manavishwam.com

మన విశ్వం

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక

MANAVISHWAM TELUGU DAILY

అభిప్రాయాలను
మార్చుకోలేని వ్యక్తి
తన తప్పుల్ని
సరిదిద్దుకోలేడు
నేటికంటే రేపు ఎక్కువ
వివేకం ప్రదర్శించాలనుకుంటే
మనిషిలో మార్పు
అవసరం

వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 25 | ఆదివారం, జూలై 12 2026 | పేజీలు - 8 | వెల : 5/-

### మా మీద కక్షతో రైతుల నోట్లో

# మట్టి కొట్టకు!”

●మేడిగడ్డను ముట్టకుండానే కన్నెపల్లి నుంచి 200 టీఎంసీలు ఎత్తేయొచ్చు

●రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసైనా ‘సోయి’ తెచ్చుకో రేవంత్ రెడ్డి: కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్,జులై 11(మన విశ్వం):** “రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా తెచ్చిన కరువు” అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే రాజకీయ

మిగతా 2లో...

# బద్నాం చేసేందుకే ‘కిలాడీ కమిటీ’..

◆కేసీఆర్ తోపాటు కేటీఆర్, హరీశ్, ఈటల సభ్యులు : సీఎం రేవంత్ రెడ్డి

◆కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ మునిగింది

◆హరీశ్ రావు స్క్రిప్ట్ ప్రకారమే ఈటల మాటలు

◆అమెరికా లో చదువుకున్న కేటీఆర్ కు ఎత్తిపోతల సూత్రం కూడా తెలియదా

◆నీటి నిల్వ సాధ్యం కాదు.. నిపుణుల కమిటీతోనే పునరుద్ధన



**తెలంగాణ బ్యూరో జులై 11(మన విశ్వం):** తెలంగాణ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడమే ధ్యేయంగా రాష్ట్రంలో ఒక “కిలాడీ కమిటీ “ ఏర్పాటైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ కమిటీలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులతో పాటు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా సభ్యుడిగా చేరారని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు, ప్రతిపక్షాల విమర్శలపై ఘాటుగా స్పందించారు.

**ఎన్‌డీఎస్ఏ’ ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారు**


కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఎలాంటి నీటిని నిల్వ చేయవద్దని జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (ఎన్డిఎస్ఏ ) స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.?”కళ్ల ముందు నీరు పారుతున్నంత మాౖ తాన ఎత్తిపోసే అవకాశం

మిగతా 2లో...

### షాబాద్ ఆరుగురి నరమేధం: నిందితుడిపై రూ.2 లక్షల రివార్డు..

# ఎస్సై సస్పెన్షన్!

-10 ప్రత్యేక బృందాలతో గాలింపు.. షాబాద్ ఎస్సై రమేశ్ సస్పెన్షన్



**క్రైం బ్యూరో, జులై 11(మన విశ్వం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆరుగురిని అత్యంత దారుణంగా నరికి చంపిన ఉదంతం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘోర కలికారానికి ఒడిగట్టి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్‌ను పట్టుకునేందుకు పోలీసులు వేటను తీవ్రతరం చేశారు. నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి రూ. 2 లక్షల నగదు రివార్డు అందజేస్తామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ కేసులో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గానూ

మిగతా 2లో...

### దమ్ముంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో

# రాజీనామా చేయించండి

### కేటీఆర్, హరీష్‌లకు మంత్రి పొంగులేటి సవాల్!



**హైదరాబాద్, జులై 11(మన విశ్వం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘాటు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మాని, దమ్ముంటే తమ పార్టీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.

**ప్రజా తీర్పును గౌరవించాలి**


ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతంగా పనిచేస్తోందని మంత్రి

మిగతా 2లో...

### ఉద్యమకారులకు గుర్తింపు.. రూ.25 వేల

# పెన్షన్ ఇవ్వాలి

- కేశవరావు కమిటీతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ భేటీ
- ఉచిత బస్సు ప్రయాణం, రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలి
- జేపీసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులు



**హైదరాబాద్, జూలై 11 (మన విశ్వం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు కల్పించడంతో పాటు, ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం

మిగతా 2లో...

### తెలంగాణకు మూడు

# బుల్లెట్ రైళ్లు

▪ఏడు మార్గాల్లో రాష్ట్రానికి పెద్దపీట

▪ప్రధాని చొరవతోనే ప్రాజెక్టులని మంత్రి వ్యాఖ్య

▪ప్రయాణ సమయాలు భారీగా తగ్గనున్నాయని వెల్లడి



**న్యూఢిల్లీ, జూలై 11 (మన విశ్వం):** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టనున్న ఏడు బుల్లెట్ రైలు మార్గాల్లో తెలంగాణకు మూడు మార్గాలు కేటాయించినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక చొరవతోనే రాష్ట్రానికి ఈ కీలక ప్రాజెక్టులు లభించాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ దేశంలోనే ప్రధాన బుల్లెట్ రైలు కేంద్రంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర ప్రజల ప్రయాణ విధానంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని మంత్రి తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో నిర్మించే ఈ మార్గాల ద్వారా ప్రధాన నగరాల మధ్య

మిగతా 2లో...

# చదువుల ‘మేధ’స్సు!

●విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న కృత్రిమ మేధ

●పాఠశాలల నుంచి వర్సిటీల వరకు డిజిటల్ పాఠాలు

●విద్యార్థి స్థాయికి తగ్గట్టుగా బోధన.. సందేహాలకు తక్షణ సమాధానాలు

●ఉపాధ్యాయులకూ తగ్గుతున్న భారం..

●సృజనాత్మకత లోపించేప్రమాదమూ ఉందంటున్న నిపుణులు



**హైదరాబాద్ (డెస్క్), జూలై 11:** ప్రపంచవ్యాప్తంగా విద్యా రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణ శరవేగంగా సాగుతోంది. సాంప్రదాయ బోధన పద్ధతులను మార్చేస్తూ.. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతోంది. అభ్యాసం, పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం (వ్యాల్యుయేషన్) వంటి కీలక రంగాల్లో ఏఐ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది.

మిగతా 2లో...

# సంపాదకీయం



# గందరగోళంగా సర్ ప్రక్రియ !

సర్ ప్రక్రియలో గందరగోళం కనిపిస్తోంది. బిఎల్‌వోలు ఎక్కడా సరిగా కనిపించడం లేదు. ముఖ్యంగా హైదరాబాద్ పట్టణంలో గేటెడ్ కమ్యూనిటీల్లో వారి ఆచూకీ లేదు. కనీసం సంప్రదించిన దాఖలాలు లేవు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సర్ తుది అంకానికి చేరుకుంది. అధికారికంగా 14వ తేదీ ఆఖరు గడువు అయినా ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్‌వోలకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. డిజిటలైజేషన్‌కు సమయం కావాల్సి ఉండడంతో అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకుంటున్నారు. మరోవైపు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నా ప్రజల్లో ఆశించిన స్పందన రావడం లేదని అధికారులు వాపోతుండగా ఆ ఫారాలను పూరించడం కష్టతరమని రాజకీయ పార్టీల ఏజెంట్లు వ్యాఖ్యానిస్తున్నారు. 'సర్' పక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చివరి రోజులు సర్వర్ సమస్య తలెత్తకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఇకపోతే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలా ఉంటే ఏడాది జైలు శిక్ష, జరిమానా పడుతుందని హెచ్చరించారు. ఇదంతా ఒక ఎత్తయితే ప్రవాసుల ఓట్ల గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది జీవనోపాధి కోసం విదేశాల్లో ఉంటున్నారు. వారు అడపాదడపా వచ్చి వెళుతుంటారు. వారి గురించి ఎన్నికల సంఘం తెలియ చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ఓటరు జాబితా ఆధారంగా.. ఎవరికైనా రెండు చోట్ల ఓటు ఉంటే గుర్తించగలుగుతారు. అదే రెండు రాష్ట్రాల్లో ఉంటే దాన్ని ఈసీఐ గుర్తించాల్సి ఉంటుంది. ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తే, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని అంటున్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి రెండు చోట్లా ఓటుహక్కు పొందినవారికి ఈసీఐ జారీచేసే నోటీస్ ఆధారంగా... ఏడాది జైలు శిక్షతో పాటు పెనాల్టీ కూడా పడుతుందని సీఈవో హెచ్చరించారు. 'సర్' ముఖ్య ఉద్దేశం.. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లను తొలగించడం, ఇతర తప్పులను సరిదిద్ది జాబితాను పూర్తిస్థాయిలో ఆధునీకరించడం లక్ష్యం. ప్రతి ఒక్క ఓటరూ ఈ పక్రియలో పాల్గొనాల్సిందేనని.. సాధారణ పౌరుల నుంచి సీఎం, పీఎం దాకా ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారం నింపాల్సిందేనని.. ఎవరికీ మినహాయింపులు ఉండవని ఇసి స్పష్టం చేసినా, సామాన్యుల చెంతకరు వెళ్లాల్సిన బిఎల్‌వోలు వెళ్లకుంటే దానికి ఎవరు బాధ్యతులన్నది ప్రశ్న. జీవనోపాధికై గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన తెలుగువారిలో అత్యధికులు గ్రామీణులే. వీరి విద్యార్హతలు అంతంత మాత్రమే. చిన్న చితకా పనులు చేస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా కొంత డబ్బును తమ కుటుంబాలకు పంపుతూ స్వదేశంలోని కుటుంబాలను పోషించుకుంటున్నారు. నే ఈ శ్రామిక జనులలో ఎక్కువ భాగం బడుగు, బలహీన వర్గాల వారే. పరాయి దేశంలో నివసిస్తున్నా, వారి మనసంతా సొంతూరు చుట్టే ఉంటుంది. సర్ కార్యక్రమంలో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొదలైన ఆ 'సవరణ' పక్రియ అసంఖ్యాక ప్రవాసులపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం చూపించడం ఖాయం. ఇప్పటి వరకు 'సర్' పూర్తయిన రాష్ట్రాలలో లక్షలాది వలస కార్మికులు, మహిళలు నష్టపోయారు. ఉపాధి వలసలు ఎక్కువగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లో 'సర్' ప్రభావం ఉంటుంది. ప్రవాస కార్మికులు అవగాహనా రాహిత్యంతో ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. వారికి సరైన మార్గదర్శకత్వం చేసే నాయకత్వం కూడా కరువయింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం, ఒక వ్యక్తి ఒక ప్రదేశంలో ఆరు నెలలకు మించి నివాసం ఉండని పక్షంలో అతను లేదా ఆమె పేరును తొలగించడం ఖాయం. ప్రవాసులే కాదు, రాజకీయ నాయకులు సైతం ఓటరుగా తాము నమోదైన ప్రదేశాలలో నివసిస్తూ ఉండరనేది వేరే విషయం. ప్రవాసులు తమ పాస్‌పోర్టుల్లో చిరునామాగా పేర్కొన్న ప్రదేశంలో ప్రవాస ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నది. అయితే దేశవ్యాప్తంగా ఇలా ప్రవాస ఓటరుగా నమోదు చేసుకునే వారి సంఖ్య స్వల్పమే. ప్రవాస ఓటరుగా నమోదయితే రేషన్‌కార్డు గల్లంతవుతుందనే భయానికి తోడుగా పేర్లు, వయస్సులోని వ్యత్యాసాల కారణంగా ఈ రకమైన నమోదుకు అత్యధికులు ఇష్టపడడం లేదు. ప్రవాసులకు సంబంధించిన ఈ కీలక అంశాలపై సరైన సమాచారంతో సుదూర దేశంలో బతుకు దెరువు పొందుతున్న వారికి స్థానిక నాయకులు దిశా నిర్దేశర చేయవల్సిన అవసరం ఉంది. విదేశాలలో, ప్రత్యేకించి గల్ఫ్ దేశాలలో ఉపాధి పొందుతున్న తెలుగువారు లక్షల సంఖ్యలో ఉన్నారు. ఈ తెలుగు ప్రవాసుల ఉనికి విషయమై ఉభయ తెలుగు రాష్ట్రాల్ లో పాలకులకుగానీ, రాజకీయ పక్షాలకుగానీ ఎలాంటి సూచనలు చేయడం లేదు. ఇలా ఇక్కడ లేని వారి పేర్లు తొలగిస్తే విదేశాల్లో బతుకుదెరువు కోసం పోయిన వారి ఓట్లు గల్లంతు అవుతాయి. తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ లాంటి జిల్లాలోని పలు గ్రామాల వారు అనేక మంది గల్ఫ్ దేశాలలో జీవనోపాధి పొందుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు హైదరాబాద్ మహానగర పాతబస్తీలోని అన్ని నియోజకవర్గాల నుంచి కూడా గల్ఫ్‌కు వలస వచ్చిన ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. వీరంతా జాగ్రత్త పడకపోతే ఓటు గల్లంతు ఖాయం.

# మా మీద కక్షతో రైతుల నోట్లో

కుట్రతో, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్లముందే గోదావరి నీళ్లు సము ద్రం పాలువుతున్నా రైతులకు ఇవ్వకుండా ఆగం చేస్తోందని ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై నిప్పులు చెరిగారు.

94 మీటర్లకే పంపులు ఆన్ చేయొచ్చు..

మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి స్పష్టమైన లేఖ రాసిందని కేటీఆర్ గుర్తుచేశారు. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళ్లు ప్రవహిస్తున్నాయని, కానీ కేవలం 94 మీటర్లకే పంపులు ఆన్ చేసే సాంకేతిక వీలుందని తెలిపారు. రాబోయే మరో 100 రోజుల పాటు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుందని అంచనా వేశారు. రోజుకు 2 టీఎంసీల చొప్పున 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు వంటి అన్ని రిజర్వాయర్లు నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు.

రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకుపోయాయి..

"2022 వరదల ఫోటోలు చూపిస్తూ కన్నెపల్లి మునిగిందని రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయి. కళ్లముందు లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే.. ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడిని బుర్రతక్కువ వాడు అనాలా? లేక రైతుల కోసం ఈ పని చేయమన్నోడిని అనాలా? గురువు చంద్రబాబు నాయుడు కోసం నీళ్లను వృథాగా కిందకి వదులుతున్నావా? అని రైతులు అడుగుతుంటే దానికి సమాధానం చెప్పే దమ్ము లేని దద్దమ్మ రేవంత్ రెడ్డి" అని కేటీఆర్ తీవ్ర పదజాలంతో విమర్శించారు.

భద్రాచలానికి అసలైన ముప్పు 'పోలవరం' తోనే!

సొంత రాష్ట్ర ప్రాజెక్టుల వల్ల సొంత గడ్డకే ప్రమాదం ఉందని రేవంత్ రెడ్డి మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమని కేటీఆర్ అన్నారు. భద్రాచలానికి అసలైన ముప్పు పోలవరం ప్రాజెక్టు వల్లే ఉందన్న విషయాన్ని దాస్తున్నారని ఆరోపించారు. "పోలవరం ముంపు కోసమే కదా భద్రాచలంలోని కొన్ని మండలాలను బీజేపీ ఏపీలో కలిపింది. మరి దీనిపై రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడరు? మీ గురువుకు కోపం వస్తుందనా? రాముడి గురించి మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకో రేవంత్, అబద్ధాలు చెప్తే నష్టపోతావు" అని హెచ్చరించారు.

పగలు కాంగ్రెస్.. రాత్రి బీజేపీ!

రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోతే పొద్దున కాంగ్రెస్ వాళ్ళతో ఉంటాడని, రాత్రికి బీజేపీ వాళ్ళతో ఉంటాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. శీల పరీక్ష చేయాలంటే ముందు నాలుగు పార్టీలు మారిన రేవంత్ రెడ్డికి చేయాలన్నారు. "రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ లాంటి పవర్ ఫుల్ పార్టీ ఒక్క ఎన్నికలో మీ దొంగ ఓట్లతో ఓడిపోతే బీఆర్ఎస్ పని అయిపోయినట్లా? రాహుల్ గాంధీ 2014 నుండి 3 సార్లు ఓడిపోయాడు, అంతమాత్రాన దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందా? వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 117 కాదు కదా.. కనీసం 7 అసెంబ్లీ స్థానాలు కూడా రావు" అని కేటీఆర్ జోస్యం చెప్పారు.హరీష్ రావును కేసీఆర్ తయారు చేసిన అజేయమైన సైనికుడిగా అభివర్ణించిన కేటీఆర్.. పార్టీ ఆవిర్భావం కంటే ముందు నుండి ఆయన కేసీఆర్‌కు రక్షణ కవచంగా నిలిచారని, ఆయన క్యారెక్టర్‌ను శంకించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదన్నారు.

# బద్నాం చేసేందుకే

ఉంటే, అసలు భారీ బ్యారేజీలు నిర్మించాల్సిన అవసరం ఏముంది? పారుతున్న నీటిని నిల్వ చేసి, ఎత్తిపోయడమే బ్యారేజీల ముఖ్య ఉద్దేశం. కన్నెపల్లి వద్ద 93.5 మీటర్ల ఎత్తులో నీటిని నిలిపితేనే ఎత్తిపో తలు సాధ్యమవుతాయి తప్ప, ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ నీటిని ఎత్తిపోయడం అసాధ్యం" అని సీఎం స్పష్టం చేశారు. అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం ఈ ఎత్తిపోతల సూత్రం కూడా తెలియదా అని ఆయన ప్రశ్నించారు.

ఈటల రాజేందర్‌పై సీఎం అసంతృప్తి

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ అంటే తమకు ఎంతో గౌరవం ఉండేదని, కానీ కాళేశ్వరం విషయంలో ఆయన చేసిన అవాస్తవ వ్యాఖ్యల వల్ల ఆ గౌరవాన్ని కోల్పోయారని అన్నారు. హరీశ్ రావు ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే ఈటల మాట్లాడారని, బీజేపీ ఎంపీగా ఉంటూ బీఆర్ఎస్ తప్పులను వెనకేసుకురావడం వెనుక అంతరార్థం ఏంటని ప్రశ్నించారు.

నాటి నిర్లక్ష్యమే నేటి మేడిగడ్డ కుప్పకూతకు కారణం

మేడిగడ్డ బ్యారేజీలో తీవ్ర లోపాలు ఉన్నాయంటూ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలలకే నాటి ఈఈ రమణారెడ్డి లేఖ రాసిన విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు.నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ లేఖను పట్టించుకోకపోవడం వల్లే నేడు మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలింది.ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణ రంగాల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ ప్రాథమిక, తుది నివేదికల్లో తేల్చి చెప్పింది.2022 జులైలో వరదలకు మునిగిపోయిన కన్నెపల్లి పంప్‌హౌస్ ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు, వినియోగంలోకి రాలేదు.


నిపుణుల కమిటీ ద్వారానే పునరుద్ధరణ

కేసీఆర్ హయాంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్‌డీఎస్‌ఏ ఈ లోపాలపై నివేదిక ఇచ్చిందని సీఎం స్పష్టం చేశారు. 80 వేల పుస్తకాలు చదివానని చెప్పుకునే మేధావుల మాటలను గానీ, ఇలాంటి "కిలాడీ కమిటీల" రాజకీయ సూచనలను గానీ పట్టించుకోవద్దని, సీడబ్ల్యూసీ మార్గదర్శకాల ప్రకారమే ముందుకు వెళ్లాలని ఎన్‌డీఎస్‌ఏ సూచించిందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను అనుసరించి, నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకే బ్యారేజీల పునరుద్ధరణ పనులను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# షాబాద్ ఆరుగురి నరమేధం:

షాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)రమేష్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులందరిపైనా కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రస్తుతం నిందితుడి కోసం పోలీసులు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. సాంకేతిక ఆధారాలు, ఘటనా స్థలాల్లోని సీసీటీవీ దృశ్యాలు, సమీప టోల్‌ప్లాజా వివరాల ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు.

పోక్సో కేసు కక్షతోనే నరమేధం




పోలీసుల కథనం ప్రకారం.. దైవాల గూడకు చెందిన రాజ్‌కుమార్‌పై గతంలో ఓ మైనర్ బాలిక పోక్సో కేసు పెట్టింది. ఆ కక్షను మనసులో పెట్టుకున్న నిందితుడు.. కట్టుకున్న భార్య, ఇద్దరు పిల్లలతో పాటు, సదరు మైనర్ బాలిక కుటుంబంపై ఘాతుకానికి పాల్పడ్డాడు. మొదట షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మైనర్ బాలిక (17) ఇంట్లోకి నిందితుడు కత్తితో ప్రవేశించాడు. బాలికను బలవంతంగా లాక్కెళ్లేందుకు ప్రయత్నించగా.. ఆమె తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మలు అడ్డుపడ్డారు. దాంతో నిందితుడు వారిద్దరినీ కత్తితో పొడిచి అక్కడికక్కడే చంపేశాడు. అనంతరం ఆ మైనర్ బాలికను దైవాలగూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు వద్దకు తీసుకెళ్లి, పీక కోసి దారుణంగా హత్య చేశాడు.అక్కడి నుంచి దైవాలగూడలోని తన సొంత ఇంటికి వెళ్లిన నిందితుడు.. తన భార్య సరిత (33), కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను సైతం కత్తితో మెడలు కోసి కిరాతకంగా హతమార్చాడు. ఈ ఘోర ఉదంతంపై జిల్లా వ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది.

# దమ్ముంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో

పొంగులేటి స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు పరిపాలించేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పునిచ్చారని ఆయన గుర్తు చేశారు.

"ప్రజలు ఐదేళ్ల పాలనకు తీర్పు ఇస్తే.. కేవలం రెండున్నరేళ్లకే అసెంబ్లీని రద్దు చేయాలంటూ, ఉప ఎన్నికలు రావాలంటూ కేటీఆర్, హరీష్ రావు ఊహాజనిత ఉబలాటపడుతున్నారు" అని పొంగులేటి ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్‌పై ప్రజల్లో పూర్తి విశ్వాసం

పభుత్వం చేపడుతున్న ప్రజాపాలన వల్లే ఇటీవలి కాలంలో జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని మంత్రి వివరించారు.

సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా నడిచింది.

బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాలైన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ వైపే నిలిచారు.

ఫామ్‌హౌస్‌కే పరిమితం చేస్తాం : కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉంటే, దమ్ము ధైర్యం ఉంటే తక్షణమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి ఉప ఎన్నికల బరిలోకి దిగాలని సవాల్ విసిరారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఫామ్‌హౌస్‌లోనే బొందపెట్టడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# ఉద్యమకారులకు గుర్తింపు..

హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కే. కేశవరావుతో తెలంగాణ సంయుక్త కార్యాచరణ సమితి (జేఏసీ) స్టీరింగ్ కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక సూచనలు, సలహాలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని కమిటీకి సమర్పించారు.అనంతరం శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసేందుకు జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఉద్యమకారునికి ఇళ్లు లేదా ప్లాట్లు కేటాయించాలని, నెలకు రూ.25 వేల పెన్షన్ అందించేలా తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

ఉద్యమకారులకు కల్పించాల్సిన ప్రధాన డిమాండ్లు ఇవే..

తెలంగాణ ఉద్యమకారులందరికీ తక్షణమే అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలి. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి.స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులకు అందుతున్న తరహాలోనే ఉద్యమకారులకు కూడా అన్ని రకాల సంక్షేమ ప్రయోజనాలు వర్తింపజేయాలి. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ సంక్షేమ విధానాలను పరిశీలించాలి.?నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం కొత్త ఉద్యోగ నియామక ప్రకటనలు విడుదల చేయాలి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. సకల జనుల సమ్మె, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న ఉద్యోగుల సేవలను గుర్తించి తగిన ప్రయోజనాలు అందించాలి. ఆర్టీసీతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

అమరవీరుల కుటుంబాలకు అండగా ఉండాలి

తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో ఇప్పటివరకు ఉద్యోగాలు రాని అర్హులకు తక్షణమే అవకాశం కల్పించాలి. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులకు మిగిలిన ఉద్యోగాలను భర్తీ చేయాలి. ప్రైవేట్ పాఠశాలల సిబ్బందికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.?"తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను ఈ జూలై నెల ముగిసేలోగా పూర్తి చేయాలి. వచ్చే ఆగస్టు మాసం నుంచే ఉద్యమకారులందరికీ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావాలని కేశవరావు కమిటీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం." – వి. శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి

# తెలంగాణకు మూడు

ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. వ్యాపారం, పరిశ్రమలు, పర్యాటకం, ఉపాధి అవకాశాల పెరుగుదలకు కూడా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని పేర్కొన్నారు.హైదరాబాద్ నుంచి విజయవాడకు బుల్లెట్ రైలు ద్వారా సుమారు గంట పది నిమిషాల్లో చేరుకునే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు. అలాగే ముంబైకి సుమారు రెండు గంటల ఇరవై నిమిషాలు, చెన్నైకి దాదాపు రెండు గంటల్లోనే ప్రయాణం పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాజెక్టులు దేశ రవాణా వ్యవస్థలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయని అన్నారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టులతో పాటు రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. రైల్వే మార్గాల విస్తరణ, ఆధునికీకరణ, స్టేషన్ల అభివృద్ధి, భద్రతా చర్యల బలోపేతంపై భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టినట్లు వివరించారు.ఈ సందర్భంగా విపక్షాలపై కూడా అశ్వినీ వైష్ణవ్ విమర్శలు చేశారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టులకు సంబంధించిన కీర్తిని కొందరు తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల రూపకల్పన, అమలుకు పూర్తి కీర్తి ప్రధాని నరేంద్ర మోదీకే చెందుతుందని స్పష్టం చేశారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌లో సుమారు రూ.800 కోట్లే కేటాయించగా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికే రూ.5,000 కోట్ల రైల్వే నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధుల ద్వారానే రాష్ట్రంలో పలు రైల్వే అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# చదువుల 'మేధ'స్సు!

విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి ప్రత్యేకంగా పాఠ్యాంశాలను రూపొందించడం, సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయడం వంటి అంశాల్లో ఈ సాంకేతికత అద్భుత ఫలితాలను ఇస్తోంది. దేశీయంగానూ జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా పాఠశాలలు, ఉన్నత విద్యాసంస్థలు ఈ నయా టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నాయి.

అటు సమయం ఆదా.. ఇటు నైపుణ్యాల వేట

కృత్రిమ మేధతో అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు బహుళ ప్రయోజనాలు చేకూరుతున్నాయి.ప్రతి విద్యార్థి గ్రహణ శక్తి ఒకేలా ఉండదు. ఏ ఐ వ్యవస్థలు విద్యార్థి స్థాయిని అంచనా వేసి, వారికి తగినట్లుగా క్లిష్టమైన అంశాలను కూడా సరళంగా వివరిస్తున్నాయి. ?గణితం, విజ్ఞానశాస్త్రాల్లో (సైన్స్) సాధనతో పాటు భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఇది ఎంతగానో దోహదపడుతోంది. భవిష్యత్ ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు చిన్నతనం నుంచే నేర్చుకునే వీలు కలుగుతోంది.

ఉపాధ్యాయులకు లెసన్ ప్లాన్లు సిద్ధం చేయడం, మార్కుల షీట్లు తయారు చేయడం వంటి పరిపాలనాపరమైన పనుల భారం తగ్గుతోంది. దీంతో వారు విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టేందుకు, వారిని సన్మార్గంలో నడిపేందుకు ఎక్కువ సమయం దొరుకుతోంది.

కాపీ కొడుతున్న 'మేధస్సు'.. విద్యావేత్తల ఆందోళననాణేనికి రెండు ముఖాలు ఉన్నట్లే.. ా× వినియోగం పెరగడంపై విద్యావేత్తలు కొన్ని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

అసైన్‌మెంట్లు, ప్రాజెక్టులు, రీసెర్చ్ పేపర్ల కోసం విద్యార్థులు సొంతంగా ఆలోచించకుండా పూర్తిగా ఏఐ ఇచ్చే సమాధానాలపైనే ఆధారపడుతున్నారు. దీనివల్ల వారి స్వతంత్ర ఆలోచనా శక్తి, రచనా నైపుణ్యాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.విద్యార్థి సొంతంగా రాశాడా? లేదా యంత్రం సాయంతో సృష్టించాడా? అన్నది తేల్చడం కష్టంగా మారుతోంది. ఏఐ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు విద్యాసంస్థలు పరీక్షా విధానాలను మారుస్తున్నాయి. ఇకపై రాత పరీక్షలతో పాటు మౌఖిక పరీక్షలు (వైవా), ప్రాజెక్టు ఆధారిత మూల్యాంకనానికి, క్లాస్‌రూమ్ డిస్కషన్లకు ప్రాధాన్యం పెంచుతున్నాయి.

'గురువు'కు ప్రత్యామ్నాయం కాదు! : కృత్రిమ మేధ ఎంత అద్భుతంగా పనిచేసినా.. అది తరగతి గదిలో ఉపాధ్యాయుడి స్థానాన్ని భర్తీ చేయలేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, మానవీయ దృక్పథాన్ని కేవలం గురువు మాత్రమే నేర్పించగలరని గుర్తు చేస్తున్నారు.

ప్రభుత్వాలు ఏం చేయాలి? : భారతదేశంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా ఈ సాంకేతికత అందాలంటే మౌలిక వసతులు పెరగాలి. పల్లెల్లో అంతర్జాల (ఇంటర్నెట్) సదుపాయాలు, డిజిటల్ పరికరాల లభ్యతను మెరుగుపరచాలి. అలాగే విద్యార్థులకు డేటా గోప్యత, ఏఐ నైతిక వినియోగం పై అవగాహన కల్పించాలి. సాంకేతికతను కేవలం ఒక 'సహాయక సాధనం'గా వాడుకుంటూ.. పుస్తక పఠనం, ప్రయోగాత్మక విద్యకు సమాన ప్రాధాన్యం ఇచ్చినప్పుడే భావితరాలకు నాణ్యమైన విద్య అందుతుంది.

# భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

- జాతీయ రహదారులు, సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష
- నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశం
- అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం



**మహబూబ్‌నగర్, జూలై 11 (మన విశ్వం ):** జిల్లాలో జాతీయ రహదారులు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనుల పురోగతిని పరిశీలించారు. సమావేశంలో భారత్‌మాల జాతీయ రహదారి ప్రాజెక్టుతో పాటు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, రాజీవ్ భీమా పథకం, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహి ంచారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన కీలక ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, పనుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

భూసేకరణ ప్రక్రియలో నిబంధనలను పూర్తిగా పాటిస్తూ భూయజమానులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన వారికి చట్టప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

జిల్లాలో అమలవుతున్న ఈ ప్రాజెక్టులు పూర్తయితే రవాణా, సాగునీరు, వ్యవసాయ రంగాలకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో పూర్తి కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ, జాతీయ రహదారులు, సాగునీటి శాఖలకు చెందిన అధికారులు పాల్గొని భూసేకరణ పనుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

# మియాపూర్‌లో ట్రాఫిక్ మళ్లింపు



- ఫ్లైఓవర్ పనులపై అధికారుల పరిశీలన
- డైవర్షన్ ప్రణాళికపై సమీక్ష
- ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశం

**హైదరాబాద్, జూలై 11 (మన విశ్వం ):** మియాపూర్ ఫ్లైఓవర్, మై హోమ్ మంగళా రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లను సైబరాబాద్ పోలీసులు సమీక్షించారు. సైబరాబాద్ సంయుక్త పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అధికారులు, సంబంధిత శాఖల ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి-65లోని మియాపూర్ నుంచి ఆల్విన్ వైపు సేవా రహదారి అభివృద్ధి కోసం ప్రతిపాదించిన ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను అధికారులు పరిశీలించారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సక్రమంగా మళ్లించేలా కార్యాచరణ రూపొందించారు. ట్రాఫిక్ మళ్లింపు అమలుకు ముందు తగిన బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, కీలక ప్రాంతాల్లో స్పష్టమైన దారి మళ్లింపు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కమిషనర్ ఆదేశించారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డైవర్షన్ అమలు చేసే ముందుట్రయల్ రన్ నిర్వహించి లోపాలను గుర్తించి సరిదిద్దాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సాఫీగా సాగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వాహనదారులు డైవర్షన్ సూచిక బోర్డులను తప్పనిసరిగా అనుసరించాలని, విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. నిర్మాణ పనుల సమయంలో నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం

- రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి
- 2,000 ఎకరాల సాగు లక్ష్యం
- రైతులకు జిల్లా కలెక్టర్ పిలుపు



**జోగులాంబ గద్వాల, జూలై 11 (మన విశ్వం ):** జిల్లాలో ఆయిల్ పామ్ తోటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 2,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. బీచుపల్లి వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర నూనె ఉత్పత్తి సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన ఆయిల్ పామ్ మొక్కలను సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎకరాకు 57 మొక్కలు నాటుకోవచ్చుని, ఒక్కో మొక్క ధర రూ.193 కాగా రైతులు కేవలం రూ.20 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగులో బిందు సేద్యానికి కూడా ప్రభుత్వం భారీ రాయితీలు అందిస్తోందన్నారు. ఐదు హెక్టార్ల వరకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీతో బిందు సేద్య పరికరాలు అందజేస్తామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 1,777 మంది రైతులు 7,164.72 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టారని కలెక్టర్ తెలిపారు. ఇందులో 349 మంది రైతులు 2,014.53 ఎకరాల్లో సాగు చేసి 4,619.64 టన్నుల దిగుబడిని సాధించినట్లు చెప్పారు. ఈ పంట ద్వారా రైతులకు గణనీయమైన ఆదాయం లభించిందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుకు దరఖాస్తు చేసుకునే రైతుల భూమి, నీటి లభ్యత, విద్యుత్ సౌకర్యాలను ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ప్రాధాన్యత క్రమంలో మొక్కలు పంపిణీ చేస్తారని తెలిపారు. రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తులు పొందించి అవసరమైన పత్రాలతో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం జిల్లా ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.

# వట్పల్లిలో అభివృద్ధి పనుల పరిశీలన



- 30 పడకల ఆస్పత్రి నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశం
- నూతన ప్రభుత్వ కార్యాలయాలకు స్థల పరిశీలన
- ప్రజలకు మెరుగైన సేవలే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, జూలై 11 (మన విశ్వం):** వట్పల్లి మండల పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వైద్య, పరిపాలనా సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 30 పడకల అత్యాధునిక ఆస్పత్రి నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు త్వరితగతిన అందుబాటులోకి వచ్చేలా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం వట్పల్లి వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ప్రతిపాదిత నూతన పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కారా ్యలయాల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఆయా కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి, పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు.

వట్పల్లి ప్రజలకు మెరుగైన వైద్య, పరిపాలనా సౌకర్యాలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సేవల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు త్వరగా ఉపయోగపడేలా అన్ని నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

# ఓటరు జాబితాపై కలెక్టర్ హెచ్చరిక

- ఎన్యూమరేషన్ పత్రం తప్పనిసరిగా సమర్పించాలి
- లేకుంటే ఓటరు జాబితా నుంచి పేరు తొలగింపు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట, జూలై 11 (మన విశ్వం ):** గత ఎన్నికల్లో ఓటు వేశామని, ప్రస్తుతం కూడా ఓటరు జాబితాలో పేరు ఉంటుందని భావించి నిర్లక్ష్యం చేయవద్దని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక హెచ్చరించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాన్ని తప్పనిసరిగా పూరించి సమర్పించాలని, లేనిపక్షంలో కొత్త ఓటరు జాబితాలో పేరు తొలగించబడే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

శనివారం జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ పరిధిలోని 130, 131 పోలింగ్ కేంద్రాలు, బాపునగర్ పరిధిలోని 122, 156 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాల పూరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. పట్టణ ప్రాంతంలో ఎన్యూమరేషన్ పత్రాల పూరణ ప్రక్రియ ఆశించిన వేగంతో సాగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడంతో పాటు పత్రాలు పూరించడంలో బీఎల్‌వోలు సహకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అంటే పూర్తిగా కొత్త ఓటరు జాబితా రూపొందించే ప్రక్రియ అని కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు ఉన్న ఓటరు జాబితా స్థానంలో కొత్త జాబితా రూపొం దించనున్నందున ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ పత్రం సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమి షనర్ శంకర్, వార్డు కౌన్సిలర్లు కందేన్‌పల్లి సత్యమ్మ, రాఘ వేంద్ర, వార్డు అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేసేందుకు అధి కారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# శాంతిభద్రతలపై ప్రభుత్వం విఫలం



- షాబాద్ ఘటనపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు
- పోక్సో కేసుల నియంత్రణపై ప్రశ్నలు
- నిందితుడిని వెంటనే పట్టుకోవాలని డిమాండ్

**హైదరాబాద్, జూలై 11 (మన విశ్వం ):** షాబాద్ మండలంలో జరిగిన ఆరు హత్యల ఘటనపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పోక్సో కేసుల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన వరుస హత్యలు రాష్ట్ర ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయని అన్నారు. ఆరుగురిని హత్య చేసిన నిందితుడు ఇప్పటికీ పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉండటం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, చేవెళ్ల, వికారాబాద్ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిందితుడిని వెంటనే పట్టుకుని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను డిమాండ్ చేశారు. చిన్నారుల రక్షణ, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పోక్సో కేసులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల్లో భద్రభావం కల్పించేలా పోలీసు వ్యవస్థ మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# యాప్రాల్ జంక్షన్ అభివృద్ధికి వేగం

- రోడ్డు భద్రత, ట్రాఫిక్ మెరుగుదలపై దృష్టి
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన మల్కాజిగిరి కమిషనర్
- మౌలిక సదుపాయాల పనులు వేగవంతం చేయాలని ఆదేశం




**హైదరాబాద్, జూలై 11 (మన విశ్వం ):** యాప్రాల్ జంక్షన్ అభివృద్ధి, రోడ్డు భద్రతా చర్యలను వేగవంతం చేసేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ శనివారం చంద్రగిరి కాలనీ, యాప్రాల్ జంక్షన్ ప్రాంతాలను ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జంక్షన్ వద్ద వాహనాలు సులభంగా మలుపు తిరిగేలా విద్యుత్ ప్రసార గోపురాన్ని మరోచోటుకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఇందుకోసం భూమి యాజమాన్య వివరాలను పరిశీలించి అవసరమైన చోట బదిలీ అభివృద్ధి హక్కుల ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. అలాగే 57 విద్యుత్ స్తంభాలు, మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మూడు చెట్లను తరలించేందుకు అవసరమైన వ్యయ అంచనాలు, డిమాండ్ నోటీసులను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

జంక్షన్ అభివృద్ధి పనుల కారణంగా మొత్తం 53 ఆస్తులు, సుమారు 6,833.72 చదరపు గజాల విస్తీర్ణం ప్రభావితమవుతుందని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో వివిధ సేవా సంస్థలతో సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. అధిక విద్యుత్ ఒత్తిడి గల స్తంభం పరిసరాలను అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ వెంటనే శుభ్రం చేయాలని పారిశుద్ధ్య విభాగానికి సూచించారు. అదే విధంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఓటరు జాబితా సవరణ విజయవంతం చేయాలి

- ఎస్ఐఆర్‌పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష
- అర్హులంతా ఓటరుగా నమోదు కావాలని పిలుపు
- పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచన



**హైదరాబాద్, జూలై 11 (మన విశ్వం ):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచించారు. సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలోని బహుళ ప్రయోజన భవనంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని అన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, అనర్హుల పేర్లను తొలగించడం, అవసరమైన మార్పులు, చేర్పులు పారదర్శకంగా నిర్వహించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు.
ప్రజాప్రతినిధులుగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, ప్రతి అర్హుడైన ఓటరు నమోదు అయ్యేలా చూడడం అందరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా యువత, మహిళలు, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారు తమ వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.
నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా నిర్వహించి ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత అప్పు తీర్చిన మిత్రుడు

- కేరళ నుంచి జగిత్యాలకు ప్రత్యేక ప్రయాణం
- గూగుల్ సాయంతో స్నేహితుడి ఇంటి గుర్తింపు
- నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా ఘటన



**జగిత్యాల, జూలై 11 (మన విశ్వం ):** పాతికేళ్ల క్రితం తీసుకున్న రూ.25 వేల అప్పును తీర్చేందుకు కేరళ నుంచి వెయ్యి కిలోమీటర్లకు పైగా ప్రయాణించి జగిత్యాల జిల్లాకు వచ్చిన వ్యక్తి నిజాయితీ అందరినీ ఆకట్టుకుంది. స్నేహం, నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశమైంది.సమాచారం ప్రకారం, మహ్మద్ ఇస్మాయిల్, ధర్మపురికి చెందిన ఎడ్ల లచ్చన్న గతంలో సౌదీ అరేబియాలో కలిసి పని చేశారు. ఆ సమయంలో అత్యవసర అవసరం కోసం ఇస్మాయిల్ లచ్చన్న వద్ద రూ.25 వేల అప్పు తీసుకున్నాడు. అనంతరం ఇద్దరూ వేర్వేరు ప్రాంతాలకు వెళ్లడంతో పరస్పర సంబంధాలు తెగిపోయాయి. అయితే అప్పు తీర్చాలనే సంకల్పంతో ఇస్మాయిల్ కేరళ నుంచి జగిత్యాల జిల్లాకు చేరుకున్నాడు. లచ్చన్న చిరునామా, ఫోన్ నంబర్ లేకపోయినా గూగుల్ మ్యాప్స్, స్థానికుల సహాయంతో ఆయన ఇంటిని గుర్తించాడు.ప్రస్తుతం లచ్చన్న గల్ఫ్ దేశంలో ఉండటంతో ఆయనతో ఫోన్‌లో మాట్లాడిన ఇస్మాయిల్, తీసుకున్న రూ.25 వేల అప్పును కుటుంబ సభ్యులకు అందజేశాడు. ఇన్నేళ్ల తర్వాత కూడా మాట నిలబెట్టుకుని అప్పు తీర్చిన తన మిత్రుడి నిజాయితీని లచ్చన్న అభినందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన సమాజంలో ఇప్పటికీ నిజాయితీ, మానవత్వం, స్నేహానికి విలువ ఉందని చాటిచెప్పిందని స్థానికులు పేర్కొన్నారు. ఇస్మాయిల్ చేసిన ఈ పని పలువురికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడుతున్నారు.

# వియత్నాం ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

- అధికారులను అప్రమత్తం చేసిన రేవంత్ రెడ్డి
- కేంద్రం, భారత రాయబార కార్యాలయంతో సమన్వయం
- బాధితులకు అన్ని విధాలా సాయం అందించాలని ఆదేశం



**హైదరాబాద్, జూలై 11 (మన విశ్వం ):** వియత్నాంలో పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే అధికారులను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారత రాయబార కార్యాలయ అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో వారి వివరాలను పూర్తిస్థాయిలో నిర్ధారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని సూచించారు.
ప్రమాద బాధితుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం ద్వారా సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బాధితులకు పూర్తి సహాయం అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

# పేదలకు ప్రభుత్వ అండ




- సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
- రూ.35.91 లక్షల ఆర్థిక సాయం అందజేత
- సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తామని మంత్రి హామీ

**ఖమ్మం, జూలై 11 (మన విశ్వం):** ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పేదల కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధికి చెందిన 129 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.35,91,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అందజేశారు. అలాగే ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేగంగా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఈ పథకం ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.
సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులెవరూ నష్టపోకుండా అధికారులు పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్‌వో మర్యాదపూర్వక భేటీ

- ఉప్పల్ ఎమ్మెల్యేను కలిసిన డా. ఆనంద్
- వైద్య సేవల విస్తరణపై చర్చ
- ప్రజారోగ్యానికి పూర్తి సహకారం అందిస్తానన్న ఎమ్మెల్యే



**హైదరాబాద్, జూలై 11 (మన విశ్వం ):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నూతన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆనంద్ శనివారం సైనిక్‌పురిలోని నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం జరిగిన ఈ భేటీలో జిల్లాలో వైద్య సేవల విస్తరణపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రభుత్వ ఆరోగ్య సేవల బలోపేతం, ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు, ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధితో పాటు ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.
జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. వైద్య సేవల విస్తరణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతనంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఆనంద్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందిస్తూ విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# యాదాద్రి పాలకమండలి బాధ్యతల స్వీకారం

- ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ
- దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పిలుపు



**యాదాద్రి భువనగిరి, జూలై 11 (మన విశ్వం ):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, దేవస్థానం పాలక మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.దేవస్థానానికి చేరుకున్న మంత్రి కొండా సురేఖకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రికి వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్ స్వామివారి చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు. దేవస్థానం చైర్మన్ ఎం. సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలక మండలి సభ్యులు ఆలయ ముఖ మండపంలో ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు సమిష్టిగా దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దేవలయాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. యాదగిరిగుట్టను దేశవ్యాప్తంగా ఆదర్శ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలక మండలి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పవిత్రత, సంప్రదాయాలను పరిరక్షిస్తూ పారదర్శక పాలనతో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలని మంత్రి కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి యాదాద్రి దేవస్థానాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు పాలక మండలి అంకితభావంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

# షాబాద్ హత్యలపై సీతక్క దిగ్భ్రాంతి

- నిందితుడిపై కఠిన చర్యలకు ఆదేశం
- బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండ
- దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసులకు సూచన

**హైదరాబాద్, జూలై 11 (మన విశ్వం ):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన ఆరుగురు హత్యల ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి, ఘటన వివరాలు తెలిసిన వెంటనే సంబంధిత పోలీసు కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి పూర్తి సమాచారం తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిందితుడిని వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు. కేసు దర్యాప్తును వేగవంతం చేసి ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా విచారించాలని సూచించారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని సీతక్క భరోసా ఇచ్చారు. బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు మానసిక, సామాజిక పరమైన సహాయాన్ని కూడా కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.
మహిళలు, చిన్నారుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరిస్తూ, బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, పోలీసులు



వెల్లడించిన వివరాల ప్రకారం షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన ఈ దారుణ ఘటనకు పోక్సో కేసు కక్షే కారణంగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తనపై పోక్సో కేసు నమోదు చేయించారని భావించిన రాజ్‌కుమార్ అనే నిందితుడు బెయిల్‌పై విడుదలైన అనంతరం బాలిక, ఆమె తల్లి, నానమ్మను హత్య చేశాడు. అనంతరం తన భార్య, ఇద్దరు చిన్నారులను కూడా హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, నిందితుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ సర్వే

**హైదరాబాద్ :** ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ)కు సంబంధించి ఇప్పటికీ చాలా మందికి ఎన్యూమరేషన్ ఫారాలే అందలేదు. అందిన వారిలో చాలా మందికి ఆ పత్రాలు ఎలా నింపాలనేది తెలియట్లేదు. కొంత మందైతే 2002 నాటి, ప్రస్తుత ఓటర్ల జాబితాలను ఎక్కడి నుంచి, ఏ విధంగా పొందాలో అర్థంకాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఓటర్లు తమ వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను బీఎల్‌వో (బూత్ లెవల్ అధికారులకు) లకు సమర్పించేందుకు ఈ నెల 24వ తేదీ వరకే గడువుంది. ఈ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఓటర్లకు పలు సందేహాలున్నాయి. వాటికి సమాధానాలివే. 1. ఇప్పటికీ నాకు ఎన్యూమరే షన్ ఫామ్ అందలేదు. ఎవర్ని, ఎలా సంప్రదించాలిగత ఎన్నికల్లో మీరు ఏ పోలింగ్ సెంటర్లో ఓటేశారో ఆ బూత్ స్థాయి అధికారిని (బీఎల్‌వో) సంప్రదించండి. మీ ఫొటో ఓటరు గుర్తింపు కార్డు (ఓటర్ ఐడీ) నంబర్ ఉన్నా, దాంతో అనుసంధానమైన మొబైల్ నంబర్ ఉన్నా వెబ్‌సైట్ లేదా ఈసీఐ నెట్ యాప్‌ను సందర్శించి ఆ వివరాలు నమోదు చేస్తే మీ ఓటు వివరాలతో పాటు బీఎల్‌వో పేరు, మొబైల్




నంబర్ కనిపిస్తాయి. ఆ నంబర్‌లో సంప్రదించి ఎన్యూమరేషన్ పేపర్?ను పొందొచ్చు. ను సందర్శించి ఇంటి పేరుతో సహా మీ పేరు, మీ తండ్రి పేరు, వయసు, లింగం, జిల్లా, నియోజకవర్గం వంటివి ఎంటర్ చేస్తే మీ ఓటు వివరాలతో పాటు బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్ లభ్యమవుతాయి. మీ పేరు ఆధార్ కార్డులో, ఓటరు జాబితాలోనూ ఒకే విధంగా ఉండి, మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో, ఎపిక్ నంబర్‌తోనూ లింక్ అయి ఉంటే పైవెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆన్‌లైన్‌లోనూ ఎన్యూమరేషన్ పేపర్‌ను సమర్పించొచ్చు. 5 నిమిషాల్లో ఈ ప్రాసెస్ పూర్తవుతుంది. 2. ఎన్యుమరేషన్ ఫారంలో ఏయే వివరాలు నమోదు చేయాలి? ఎలా నింపాలి?ఎన్యూమరేషన్ ఫారం పైభాగంలో మీ పేరు, ఓటరు ఫొటో ఐడీ కార్డు నంబర్, అడ్రస్, పోలింగ్ సెంటర్ వివరాలు, నియోజకవర్గం, మీ ఫొటో ముందే ముద్రించి ఉంటాయి. 2002 నాటి ఓటర్ లిస్ట్?లో మీ పేరు ఉన్నట్లయితే ఆ వివరాలను ఎంటర్ చేయాలి. అప్పటి జాబితాలో మీ పేరు లేకపోయినట్లయితే మీ తల్లిదండ్రులు లేదా భార్య/ భర్త లేదా ఇతరత్రా కుటుంబీకులు, సంబంధీకుల పేర్లు ఎవరివి ఉంటే వారి వివరాలు ఎంటర్ చేయాలి. మీ డేట్ ఆఫ్ బర్త్, ఆధార్, సెల్?ఫోన్ నంబర్, తండ్రి/ సంరక్షకుడి పేరు, తల్లి పేరు, భార్య/ భర్త పేరు, వారి ఎపిక్ నంబర్ (అందుబాటులో ఉంటే) వివరాలన్నీ నింపి, కొత్త కలర్ ఫొటోలను అతికించి బూత్? లెవల్ అధికారికి ఇవ్వాలి. రెండు పత్రాల్లో ఒకదానిపై బీఎల్‌వో సంతకం చేసి, దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారు. దీన్ని తప్పనిసరిగా మీ వద్ద భద్రపరుచుకోవాలి. 3. వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను బీఎల్‌వోలకు ఎప్పటిలోగా సమర్పించాలి? గడువులోగా సమర్పించకపోతే నష్టం ఏంటి?వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను ఈ నెల 24వ తేదీలోగా బీఎల్‌వోలకు సమర్పించాలి. లేకపోతే ఓటు హక్కును కోల్పోతారు. తరువాత ఈసీ విడుదల చేసే ముసాయిదా జాబితాలో మీ పేరు ఉండదు. ఆ తర్వాత మళ్లీ ఓటు హక్కును పొందాలంటే కొత్తగా ఫారం-6లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దాంతో పాటు మీ అర్హత నిరూపించుకునే విధంగా ఎన్నికల సంఘం(ఈసీ) నిర్దేశించిన 11 రకాల పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలి.

# తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోంది

**హైదరాబాద్, జులై 11:** దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం



చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుంది. నరేంద్ర మోదీ.. బడ్జెట్‌లో తెలంగాణకి నిధులు పెంచారు. యూపీఏ ప్రభుత్వం 800 కోట్ల రూపాయలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తే.. మేము తెలంగాణకు 5000 కోట్ల రూపాయలు ఇచ్చాము' అని అన్నారు. 322222222223

# ప్రపంచ జనాభా దినోత్సవం

**హైదరాబాద్:** ప్రపంచ జనాభా దినోత్సవం ( ఏటా జూలై 11న నిర్వహిస్తారు. జనాభా పెరుగుదల, తగ్గుదల వల్ల కలిగే లాభనష్టాలను అవగాహన పరిచేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1987, జూలై 11 నాటికి ప్రపంచ జనాభా 500 కోట్ల (5 బిలియన్లు)కు చేరుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జనాభా పెరుగుదల మానవజాతి మనుగడపై చూపే ప్రభావాల గురించి అవగాహన కల్పించేందుకు 1989లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ) ఈ దినోత్సవాన్ని ప్రతిపాదించింది. 1990 నుంచి ఏటా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజలకు.. చిన్న కుటుంబాలు, సుస్థిర అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించడం, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం , మానవ హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించడం. యూఎన్‌డీపీ ప్రతి ప్రపంచ



జనాభా దినోత్సవానికి ఒక థీమ్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ ఏడాది థీమ్ 'రియలైజ్ ది హోప్స్ అండ్ అస్పిరేషన్స్ ఆఫ్ యంగ్ పీపుల్- టుడే అండ్ ఫర్ ది ఫ్యూచర్'. ప్రస్తుతం ప్రపంచ జనాభా 830 కోట్లకు చేరుకుంది. యూఎన్ పాపులేషన్ అవార్డు-2026 వ్యక్తిగత విభాగంలో సెనెగల్‌కు చెందిన ప్రొఫెసర్ సెరిగ్నే మాగ్యే గుయేకు, సంస్థాగత విభాగంలో బురుండికి చెందిన ఫౌండేషన్ బాన్ యాక్షన్ ఉముగిరనేజాకు లభించింది. ఈ అవార్డును ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1981లో

# షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద హైటెన్షన్- నిందితుడిని అప్పగించాలని స్థానికుల డిమాండ్

**రంగారెడ్డి జిల్లా :** ఆరుగురు అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెం టనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని మృ తుల బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాబాద్ పోలీస్ స్టేషం ఎదుట రహదారిపై బైఠాయించారు. దీంతో రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాల న్నారు. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేయకపోతే మరొకరి ప్రాణాలు తీసే అవకాశం ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి షాబాద్ పీఎస్? వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసులో నిర్లక్ష్యంగా



ంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటా యని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు."షాబాద్‌లో జరిగిన ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్?గా తీసుకుంది. ఈ విషయం తెలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరం. కేసు నమోదైన తర్వాత అధికారులు పట్టించుకోలేదని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎస్ఐని సస్పెండ్ చేయడం జరిగింది. బాధ్యులైన వారికి చట్ట పరంగా శిక్షిస్తాం"- సి.నారాయణ రెడ్డి, లనిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఆరు గురి హత్యల ఘటనపై స్పందించిన మంత్రి సీత క్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఫ్యూ చర్ సిటీ సీపీ తరుణ్ జోషితో ఫోన్‌లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ౦ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సీతక్క తెలిపారు.

# పార్టీ మార్పుల గురించి రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లు కూడా రావని, ప్రజ లు ఆ పార్టీని బొంద పెట్టడం ఖాయమని బీఆ ర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలి పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వేలో కూడా స్పష్టంగా బీఆర్ఎస్‌కు 78 సీట్లు వస్తా యని స్పష్టంగా తేలిందన్నారు. బీఆర్ఎస్?ను మొలకెత్తనివ్వబో నన్న రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని లేదా అసెంబ్లీ రద్దు చేసి మొత్తం ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కనీసం ఫిరా యించిన పది మంది ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి ఉపఎన్ని కలకు సిద్ధం కావాలని కేటీఆర్ అన్నారు. తక్కువ మాట్లాడితే మంచిది : కేసీఆర్ తయారు చేసిన సైనికుడు, ఆయనకు రక్షణ కవచంగా ఉన్న నాయకుడు హరీశ్ రావ ౢపై పుకార్లు కొత్త కాదని వ్యాఖ్యానించారు.



హరీశ్ రావు చాలా సార్లు స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. శీలపరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి అని కేటీఆర్ అన్నారు. ఢిల్లీ వెళ్లి ఉదయం కాంగ్రెస్, రాత్రికి బీజేపీ కాళ్లు పట్టుకునే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పార్టీ మారే విషయమై రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద యథాతథ స్థితి కొనసాగిస్తూనే కన్నేపల్లి వద్ద నీటిని ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం కూడా స్పష్టంగా చెప్పినప్ప టికీ రేవంత్ రెడ్డికి భేషజాలు అడ్డు వస్తున్నాయని ఆక్షేపించారు. భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నం : నీటిని ఎత్తిపోసేది లేదని సీఎం, మంత్రి ఉత్తమ్ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ అయిపోయిందని ఇంజినీర్లు చెప్తున్నారని కేటీఆర్ తెలిపారు. నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి బేసిన్?లోని జలాశయాలు అన్నీ నింపవచ్చని పేర్కొన్నారు. 2022 లో 247 టీఎంసీల వరద తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట మేటిగడ్డ అని నిరూపించిందని, భద్రాచలం మునిగిపోతుందని సీఎం భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలి : కన్నేపల్లిలో పంపులు పూర్తి సిద్ధంగా ఉన్నా, ముఖ్యమంత్రి మాత్రం దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇంజినీర్లతో సీఎం కనీసం ఒక్క సారైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. సీఎం చెప్పినట్లు నీరు లేకపోతే దిగువన ఏపీ పట్టిసీమ నుంచి ఎలా ఎత్తిపోస్తోందని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఐదు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్




**శ్రీరాంపూర్(మంచిర్యాల):** ఏడు విభాగాల్లో 50 అం శాల్లో అత్యుత్తమంగా నిలవడంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణికి చెందిన ఐదు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ లభించింది. ఇందులో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన రెండు గనులున్నాయి. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ద్వారా ఏటా పోటీలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 382 గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా, బొగ్గు గనుల్లో పనివిధానం, కార్మిక సంక్షేమం, పర్యావరణ రక్షణ చర్యలు, సమీప గ్రామాల అభివృద్ధి వంటి అంశాలను ఏడు విభాగాలుగా ఏర్పాటు చేసి 50 అంశాలను పరిశీలించారు. అన్నింటిలోనూ మేటిగా కనిపించడంతో 5 స్టార్ రేటింగ్‌ను ప్రకటించారు. అలాగే సింగరేణికే చెందిన మరో 17 గనులు 4 స్టార్ రేటింగ్ సాధించినట్లు అధికారులు పేర్కొన్నారు. సింగరేణి గనులు 5 రేటింగ్ స్టార్ రేటింగ్ సాధించడంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన పనితీరుతో ప్రతిభ చూపాలని ఆదేశించారు.

# షాబాద్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు.. సీఐ, ఎస్ఐపై

**రంగారెడ్డి:** షాబాద్‌లో సంచలనం సృష్టించిన ఆరుగురి హత్య కేసు మరో కీలక మలుపు తిరి గింది. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన పో లీసు అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ ఆర్‌సీ)ని న్యాయవా ది రామారావు ఇమ్మనేని ఆశ్రయించారు. బాధి తురాలి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ రమేశ్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు. గతంలో బాధితురాలి తండ్రి అనుమానాస్పద మృతిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ రమేశ్ తగిన విధంగా స్పందించి, చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించారని న్యాయవాది ఆరోపించారు. ఆ నిర్లక్ష్యమే అనంతరం జరిగిన ఆరు హత్యలకు కారణమైందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, పోక్సో బాధితురాలితో సహా ఆరుగురు ప్రాణాలు తీసిన ప్రధాన నిందితుడైన రాజ్‌కుమార్‌పై చర్యలు




తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి రామారావు ఫిర్యాదు చేశారు. కేసు విచారణ వేగవంతం చేసి ఆ సైకో కిల్లర్‌కు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన కోరారు. బాధితురాలి కుటుంబంలో మిగిలిన సభ్యులకు తక్షణమే భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించాలని పిటిషన్‌లో విన్నవించారు. అయితే, ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈ ఫిర్యాదుపై ఏ విధంగా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, షాబాద్ ఘటనలో ఇప్పటికే ఎస్ఐ రమేశ్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు

# నిమ్స్‌లో మెడికల్ షాప్‌ల 'ఔషధాల' దందా!

**హైదరాబాద్ :**నిమ్స్(నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో జరుగుతున్న మందుల షాపుల దం దాపై చర్యలకు రంగం సిద్ధమైంది. ఓ షాపు నిర్వాహకుడు ఏకంగా బౌన్సర్లను పెట్టి మరీ పేషెంట్లకు మందులు అంటగడుతున్న వైనాన్ని ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు గా తెలుస్తోంది. షాప్ ముందు భాగంలో షెడ్‌లా వేసి ఆక్రమించి దందా కొనసాగించడంపై పేషెంట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేక ాకుండా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా స్పెషాలిటీ బ్లాక్‌లో ఓ పెద్ద గదిని గోదాం కింద మార్చి మెడిసిన్ నిల్వ చేయడం కూడా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఓ ప్రభుత్వ ఆస్పత్రిని తమ అడ్డాగా మార్చుకొని రూ.కోట్ల దందా చేస్తున్న వైనంపై సంబంధిత అధికారులే విస్తుపోతున్నారు. నిమ్స్ ఆస్పత్రిలోని కొందరు అధికారుల అండదండలతోనే యథేచ్ఛగా ఈ దందా కొనసాగిస్తున్నట్లుగా ఉన్నతాధికారులు గుర్తించారు. లోపాయికారీ ఒప్పందాలతో : సాధారణంగా సినిమా నటులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల వెంట బౌన్సర్లు



ఉంటారు. వారు బయటకు వెళ్లే సందర్భాల్లో రక్షణగా నిలుస్తుంటారు. కానీ నిమ్స్ హాస్పిటల్‌లో ఏకంగా బౌన్సర్లును పెట్టి మరీ పేషెంట్లతో మెడిసిన్ కొనిపిస్తున్నారు. ముందు నవ్వుతూ చెప్పి వినకపోతే బలవంత ంగా తమ మెడికల్‌షాపు వద్దకు తీసుకువెళ్తున్నట్లు పేషెంట్లు చెబుతున్నారు. గతంలో ఓ యువతిని ఇలానే బౌన్సర్లు ఇబ్బందులకు గురిచే యడంతో ఆమె గొడవకు దిగి ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ంది. ఈ విషయం బయటకు పొక్కనీయకుండా అధికారులు కప్పిపుచ్చారు. కానీ ఈ దందా అలాగే కొనసాగుతుండటంతో కొత్త బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ డా. రాహుల్‌దేవ్‌రాజ్ దృష్టికి వచ్చింది. ప్రాథమిక విచారణలో వాస్తవాలు బయటపడుతుండటంతో వెంటనే బాధ్యులపై చర్యలకు ఆదేశించినట్లు సమాచారం. బౌన్సర్లను తొలగించడంతో పాటు ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లుగా సమాచారం. కొంతమంది వైద్యులతో మందుల షాపు నిర్వాహకులకు లోపాయికారీ ఒప్పందాలు ఉండటంతో వారి ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. ఆ అధికారులు ఎవరు : సదరు మందుల షాపు నిర్వాహకులు ఏకంగా నిమ్స్‌ను తమ వ్యాపారానికి అడ్డాగా మార్చుకున్న వైనం విస్తుగొలుపుతోంది. నిమ్స్ హాస్పిటల్‌లో అధికారుల హస్తం లేకుండా ఇంతవిచ్చలవిడితనం సాధ్యం కాదని ఓ అంచనాకు వచ్చారు. కొసదరు మందుల షాపు నిర్వాహకులు ఏకంగా న్నేళ్లుగా అక్రమంగా మెడిసిన్‌ను ఆస్పత్రిలోనే నిల్వ చేస్తున్నారు. దీనిపై నిమ్స్‌కు ఎలాంటి రెంట్? కూడా చెల్లించడం లేదు. దీనివెనుక ఎవరి హస్తం ఉందనే విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు.

ఆదివారం,
జూలై 12, 2026

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH
తెలుగు వారా దినపత్రిక



## ఉప ముఖ్యమంత్రి పవన్ కుడి భుజానికి సర్జరీ పూర్తి.. రెండు నెలల తర్వాత మరో సర్జరీ..



**అమరావతి, జులై 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భుజాలకు సర్జరీ చేయించుకోవటం కోసం ముంబైకి వెళ్లిన సంగతి తెలిసిందే. 2016లో తగిలిన గాయాలకు తోడు.. పోరాట యాత్ర నుంచి గత ఎన్నికల ప్రచారం వరకు పార్టీ శ్రేణులు, అభిమానులు చేతులుపట్టి లాగడంతో పవన్‌కు తీవ్రమైన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ అయ్యాయని డాక్టర్లు తేల్చారు. రెండు భుజాలకు సర్జరీ చేయాలని చెప్పారు. అయితే, రెండు భుజాలకు ఒకేసారి శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి తీవ్రత భరించలేని స్థాయిలో ఉంటుందని డాక్టర్లు పవన్‌కు సూచించారు. తొలుత కుడి భుజానికి సంబంధించి రొటేటర్ కఫ్ ఇంజ్యూరీకి శనివారం సర్జరీ చేశారు. మూడున్నర గంటలపాటు సర్జరీ సాగింది. మరో భుజానికి రెండు నెలల వ్యవధిలో సర్జరీ చేస్తామని డాక్టర్లు చెప్పారు. పవన్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. పవన్ త్వరగా కోలుకోవాలి: సీఎం చంద్రబాబుఉప ముఖ్యమంత్రి సర్జరీ చేయించుకోవటంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో శనివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ సమయంలో ఆయనకు మంచి ఆరోగ్యం చేకూరాలని, తగిన శక్తి లభించాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు.

# బ్రాహ్మణి స్టీల్స్ భూముల బాగోతం – జగన్ అవినీతి సామ్రాజ్యానికి పునాది

**కడప జిల్లా:** బ్రాహ్మణి స్టీల్‌ప్లాంట్ పేరుతో భూములను స్వాహా చేసిన గాలి జనార్దన్‌రెడ్డికి తెరవెనక భాగస్వామి మాజీ సీఎం జగన్ అని రాష్ట్ర ప్రభు త్వం ఆరోపించింది. ఓబుళాపురం గనులు తవ్వి, దోపిడీ చేసేందుకే బ్రాహ్మణి స్టీల్స్ పుట్టిం దని స్పష్టం చేసింది. జగన్ అవినీతి సామ్రా జ్యానికి పునాది అదేనని తేల్చిచెప్పింది. బ్రాహ్మణి స్టీల్‌ప్లాంట్ కు సంబంధించి నాడు వైఎస్?, తర్వాత జగన్ జమానాలో భూముల్ని అడ్డం పెట్టుకుని దోపిడీ చేసింది చాలక ఇప్పుడు పరిశ్రమలకు భూములిచ్చి యువతకు ఉపాధి కల్పిస్తుంటే వైఎస్సార్‌సీపీ నేతలు ఓర్వలేకపో తున్నారని ప్రభుత్వం దుయ్యబట్టింది. వారికి భూమి అంటే కబ్జా, దోపిడీ, అవినీతి, బ్యాంక్ బ్యాలెన్స్ అని ఆరోపిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. కానీ కూటమి ప్రభుత్వానికి భూమి అంటే భవిష్యత్తు, ఉద్యోగాలు, అభివృద్ధి, పరిశ్ర మలు అని వివరించింది. నిబంధనలన్నీ పక్కనపె ట్టి: బ్రాహ్మణి స్టీల్స్ భూముల బాగోతం- వాస్తవాలు పేరుతో సర్కారు విడుదల చేసిన ప్రకటనను పరిశీలిస్తే బ్రాహ్మణి సంస్థకు భూ




కేటాయింపుల్లో నాటి వైఎస్ ప్రభుత్వం ప్రాథమిక నిబంధనలన్నింటినీ పక్కనబెట్టింది. గాలి జనార్దన్‌రెడ్డికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ అప్పనంగా కట్టబెట్టారు. స్టీల్ ప్లాంటు కోసం కడప జిల్లాలో ఎకరా 18 వేల చొప్పున 10వేల 760 ఎకరాలు, విమానాశ్రయానికి 25వేల చొప్పున 3వేల 115 ఎకరాల్ని కట్టబెట్టారు. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుతో 10వేల మందికి ప్రత్యక్షంగా లక్ష మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని నమ్మబలికారు. అయినా బ్రాహ్మణి స్టీల్స్ ఏర్పాటు కాలేదు, ఉద్యోగాలూ లేవు. స్టీల్‌ప్లాంట్ కోసమే ఓఎమ్‌సీకి 320 ఎకరాల్లో మైనింగ్ లీజ్ ఇచ్చారు. ప్లాంటు నిర్మాణం పక్కనపెట్టిన గాలి జనార్దన్ రెడ్డి అండ్ కో తవ్వకాలు చేశారు. ఉక్కు ఉత్పత్తికి వినియోగించాల్సిన ఖనిజాన్ని విదేశాలకు ఎగుమతి చేశారు. వేల కోట్ల అవినీతిలో వైఎస్ కుటుంబం లబ్ధి పొందిందని ప్రభుత్వం తన ప్రకటనలో ఆరోపించింది. తక్కువ ధరకే ఇనుప ఖనిజం ఇచ్చేలా ఓఎంసీతో రెడ్‌గోల్డ్ సంస్థ ఒప్పందం చేసుకుందని, అక్కడ నుంచి సాక్షిలోకి నిధులు వెళ్లాయని, జగతి పబ్లికేషన్స్ చిరునామాతోనే రెడ్‌గోల్డ్ రిజిస్ట్రేషన్ అయిందని వివరించింది. ఇందిరా టెలివిజన్‌లో 30కోట్ల పెట్టుబడి పెట్టిన ఆర్?ఆర్? గ్లోబల్ చిరునామా కూడా అదేనని తెలిపింది. ఓబుళాపురం అక్రమాలపై టీడీపీ పోరాటాలు చేయడంతో 2009 డిసెంబరు 8న సీబీఐ దర్యాప్తునకు నాటి ప్రభుత్వం ఆదేశించింది. రాజధానికి అంత భూమి ఎందుకంటూ అక్కసు: 2012 మే 31న బ్రాహ్మణి స్టీల్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దుచేసింది. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక జనార్దన్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహ రించారు. ఓఎంసీ తవ్వకాలు పునరుద్ధరించినా అభ్యంతరం లేదని 2022లో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయించారు. దీన్ని సుప్రీంకోర్టు నియమించిన అమికస్ క్యూరీ బయటపెట్టారు. ఫలితంగా జగన్ ప్రభుత్వం పాచిక పారలేదు. జగన్ సీఎం అయ్యాక స్టీల్‌ప్లాంట్‌కు రెండుసార్లు శంకుస్థాపనల పేరుతో డ్రామాలాడారు. కానీ ప్రహరీ కూడా కట్టలేదు. పెట్టని స్టీల్‌ఫ్యాక్టరీకి 14వేల ఎకరాల భూముల్ని అప్పనంగా ఇచ్చిన వైఎస్? కుటుంబం ఇప్పుడేమో రాజధానికి అంత భూమి ఎందుకంటూ అక్కసు వెళ్లగక్కుతోందని ప్రభుత్వం మండిపడింది. గూగుల్‌కు భూములి స్తే కోర్టులకెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారని, టీసీఎస్, కాగ్నిజెంట్‌లకు భూములిస్తే దానిపైనా పడి ఏడని ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం

**విశాఖపట్నం:** భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి చేరడం దేశ భద్రతకు మరింత బలోపేతం చేస్తుందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు. భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్‌వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును



దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ షిప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, పూర్తి స్థాయి నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునికీకరిస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన హెచ్చరించారు. మారిప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత టైమ్ విజన్-2030 అమలులో భాగంగా సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. షిప్‌బిల్డింగ్ రంగంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, భారత్‌ను ప్రపంచ స్థాయి షిప్‌బిల్డింగ్, మెరిటైమ్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ప్రపంచ స్థాయి మెరిటైమ్ ఎకోసిస్టమ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.

## తిరుమలలో అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ



**తిరుమల :** వరుస సెలవుల కారణంగా తిరుమల లో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. రెండవ శనివారం, ఆదివారం సెలువు దినాలు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా పాచికల్వ గంగమ్మ ఆలయం వరకు భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని తెలిపారు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు బారులు తీరాయి. దీంతో రుయా ఆస్పత్రి కూడలి నుంచి ఇస్కాన్ ఆలయం మీదుగా బస్టాండ్‌కు వాహనాలను మళ్లించారు. గరుడ కూడలి మీదుగా వెళ్లాల్సిన వాహనాలను అన్నారావు కూడలి బస్టాండ్‌కు మళ్లించారు. కాగా శుక్రవారం స్వామివారిని 73,265 మంది భక్తులు దర్శించుకోగా 39,690 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు చెల్లించుకున్న ల ద్వారా హుండీకి రూ. 4.26 కోట్ల ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వివరిం చారు. 4.09 లక్షల లడ్డూలను విని, 2.98 లక్షల మందికి అన్నప్రసాదం అందజేశామని వెల్లడించారు.

## సాయికృష్ణ లాకప్ డెత్ కేసు.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఏపీ ప్రభుత్వం..

**అమరావతి, జులై 11:** సాయికృష్ణ లాకప్ డెత్ కేసు విచారణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కృష్ణల ఒక మాజీ సీఐ నాగరాజు పోలీస్ కస్టడీపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సిట్ సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సీఐ నాగరాజు కస్టడీ విచారణపై హైకోర్టు విధించిన కఠిన నిబంధనలపై ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. నిందితుడి ట్రాన్సిట్ సమయంలో



పూర్తి నిడివి వీడియో రికార్డింగ్ చేయాలన్న షరతును సిట్ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. నిరంతర వీడియో నిఘా వల్ల దర్యాప్తు గోప్యత దెబ్బతినే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. సాయికృష్ణ మృతదేహం అన్వేషణ, సీన్ రికన్‌స్ట్రక్షన్‌కు హైకోర్టు కండీషన్లు అడ్డంకిగా మారాయని పేర్కొంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేసింది. నిందితుడిని ఎటువంటి కఠిన షరతులు లేకుండా విచారించేందుకు అనుమతి ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. కాగా, విజయవాడలో సంచలనం సృష్టించిన కస్టోడియల్ డెత్ కేసులో నిజాలు రాబట్టేందుకు సుప్రీంకోర్టు తీర్పు కీలకంగా మారింది. సిట్ వేసిన ఈ పిటిషన్ వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# జగన్‌ది 'హిట్ అండ్ రన్' మనస్తత్వం

**అమరావతి:** సోషల్ మీడియాను కొందరు నేర మనస్తత్వం కలిగిన వ్యక్తులు దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. అమరావతిలో మీడియాతో చిట్‌చాట్ సందర్భం గా ఆయన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. జగన్‌ది 'హిట్ అండ్ రన్' మనస్తత్వమని చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రంలో సంఘటనలు జరిగేలా చేసి, తర్వాత బెంగళూరుకు వెళ్లి దాక్కుంటు న్నారని విమర్శిం చారు. టీడీపీ నేతలను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టి, ఏదో ఒక అరాచకం జరిగేలా చేయాలని ప్రయత్నిస్తున్నా రని అన్నారు. తాము మాత్రం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ రెచ్చిపోవద్దని స్పష్టమైన ఆదే శాలు ఇచ్చామని సీఎం తెలిపారు. అనంత పురంలో జరిగిన



ఘటనలాంటి సంఘటనల వెనుక కూడా ప్రత్యర్థుల ప్రేరేపణ, ఉచ్చు పన్నే ప్రయత్నాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి చర్యలు సైకో మనస్తత్వానికి నిదర్శనమని చంద్రబాబు అన్నారు. తెలంగాణలో పోక్సో కేసులో నిం దితుడిగా ఉన్న వ్యక్తి బెయిల్‌పై బయటకు వచ్చి ఆరుగురిని హత్య చేసిన ఘటనను ప్రస్తావిస్తూ, నేర మనస్తత్వం ఎంత ప్రమాదకరమో వివరించారు. జగన్ కూడా అలాంటి నేర మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని సీఎం ఆరోపించారు. తనకు సహకరించని వారిపై దాడి చేయడం, వారిని లక్ష్యంగా చేసుకోవడం ఆయన తీరుగా మారిందని విమర్శించారు. జగన్ నమ్ముకునేది రెండే రెండు అంశాలని, ఒకటి గొడ్డలి, రెండోది సోషల్ మీడియాలో నెగెటివ్ ట్రోలింగ్ అని వ్యాఖ్యానించారు. మీడియాలో నెగెటివ్ ట్రోలింగ్ అని ఈ తరహా ప్రచారాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొంటోందని చంద్రబాబు చెప్పారు. ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆధ్యాత్మికత కూడా అవసరమని, అప్పుడే నిజం ఏది, అబద్ధం ఏది అనే విషయాన్ని సులభంగా గుర్తించే సామర్థ్యం పెరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

# 18 నౌకల్లో రూ.9వేల కోట్ల సరకును సురక్షితంగా భారత్‌కు చేర్చాం


**విశాఖపట్నం, జులై 11:** ప్రస్తుత పశ్చిమాసియా సంక్షోభ పరిస్థితుల నడుమ భారత నౌకాదళం దేశ ఆర్థిక స్థిరత్వానికి బలమైన రక్షణ కవచంగా నిలిచిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. (శనివారం) విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డ్‌లో అత్యాధునిక స్టీల్త్ ఫ్రిగేట్ 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' యుద్ధనౌకను అధికారికంగా నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన (కమిషనింగ్) అనంతరం ఆయన మాట్లాడారు. సవాలుతో కూడిన గ్లోబల్ పరిస్థితుల్లో నౌకాదళం చేపట్టిన 'ఆపరేషన్ ఊర్జా సురక్ష' అద్భుత విజయాన్ని సాధించిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఆర్థిక ప్రయోజనా లకు రక్షణగా 'ఆపరేషన్ ఊర్జా సురక్షపశ్చి మాసియాలో ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి సముద్ర మార్గాల్లో వాణిజ్య నౌకలకు ముప్పు పెరిగిన నేపథ్యంలో, భారత నౌకాదళం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని రక్షణ మంత్రి పేర్కొన్నారు.'ఆపరేషన్ ఊర్జా సురక్ష' ద్వారా రక్షణ రంగం సుమారు 18 వాణిజ్య నౌకలకు సురక్షిత రక్షణ(ఎస్కార్ట్) కల్పించిందని తెలిపారు. ఈ నౌకల్లో తరలించిన అత్యవసర సరకుల విలువ రూ.9,000 కోట్లకు పైగా ఉంటుందని స్పష్టం చేశారు. 'మన నౌకాదళం పోరాడే శక్తిగా మాత్రమే కాదు, భారతదేశ



ఆర్థిక ప్రయోజనాలను కాపాడే బలమైన రక్షకుడిగా కూడా అవతరించింది' అని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. ఐఎన్ఎస్ మహేంద్రగిరి ప్రాధాన్యం: 'బ్లూ-వాటర్' సామర్థ్యంప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన చివరి ఫ్రిగేట్ క్లాస్ యుద్ధనౌక అయిన 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' నౌకాదళం బలాన్ని మరింత పెంచుతుందని మంత్రి తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. 'ఇది ఒక 'బ్లూ-వాటర్' నౌక. అంటే కేవలం తీరప్రాం తాలకే పరిమితం కాకుండా, సుదూర ప్రాంతా ల్లోని అగాధ సముద్రాలలో వారాల తరబడి భారత నౌకా ప్రయోజనాలను ఇది కాపాడ గలదు. ఇప్పటివరకు భారతదేశం సమ ద్రం ఆధారంగా తన దిశను మార్చుకుంది. కానీ ఇప్పుడు సముద్రపు దిశను శాసించే సామ ర్థ్యాన్ని మన దేశం సొంతం చేసుకుంటోంది' అని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఇండో-పసిఫిక్‌లో 'నెట్ సెక్యూరిటీ ప్రొవైడర్'గా భారత్‌ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని సముద్ర దార్శనికత 'మహా సాగర్' విధానాన్ని రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ అత్యంత నమ్మకమైన భాగస్వామిగా ఎదిగిందని, ప్రపంచ దేశాల చూపు ప్రస్తుతం ఈ ప్రాంతంపైనే ఉందని అన్నారు. సముద్రపు దొంగల నిర్మూలన, విపత్తు నిర్వహణ సహాయక చర్యలు, యుద్ధ ప్రాంతాల నుంచి విదేశీయులను సురక్షితంగా తరలించడంలో భారత నౌకాదళం ఎల్లప్పుడూ'ఫస్ట్ రెస్పాండర్' (తొలి స్పందనదారు)గా నిలుస్తోందని స్పష్టం చేశారు. భారత సాయుధ దళాల పోరాట పటిమకు, వ్యూహాత్మక సన్నద్ధతకు 'ఆపరేషన్ సిందూర్'ఒక నిదర్శనమని, శత్రువులను మట్టుబెట్టే సామర్థ్యం భారత్‌కు ఉందని హెచ్చరించారు.

## యువత పరిశోధనలు, ఆవిష్కరణలు స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలి: గవర్నర్

**విశాఖపట్నం, జులై11:**
యువత పరిశోధనలు, ఆవిష్కరణలు స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్న ర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. (శని వారం) విశాఖపట్నంలో ఏయూ కన్వెన్షన్ హాల్లో జేఎన్టీయూ జీవి ప్రథమ స్నాతకోత్సవం జరిగిం ది. 2023, 2024, 2025 విద్యా సంవత్స రాలకు చెందిన ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప ట్టాలు, ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బం గారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులు ప్రదా నం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ గవర్నర్ నజీర్, వీసీ వీవీ.సుబ్బారావు, నిర్మాణ్ ఆర్గనైజే షన్ సీఈఓ మయూర్ పట్నాల, వివిధ యూని వర్శిటీల వీసీలు, రిజిస్ట్రార్లు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివా సులు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. విద్యార్థు లు కేవలం డిగ్రీలకే పరిమితం కాకూడదు.. విద్యా ర్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకూ డదని గవర్నర్ వ్యాఖ్యానించారు. మారుతున్న సాంకేతి కతకు అనుగుణంగా ఉపాధి నైపుణా ్యలను పెంపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, రోబోటిక్స్ వంటి సాంకేతికతను సమాజ



శ్రేయస్సు కోసం ఉపయోగించాలని మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులను ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు, విద్యాసంస్థలదే కీలక పాత్ర అని తెలిపారు. జేఎన్‌టీయూ జేవీ క్యాంపస్‌లో ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన వెల్లడించారు. జల సంరక్షణ పటిష్ఠంగా అమలు చేస్తున్నారు..క్యాంపస్‌లో జల సంరక్షణ పటిష్ఠంగా అమలు చేస్తున్నారని గవర్నర్ కొనియాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించడం, క్యాంపస్ అంతటా ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా యూనివర్శిటీని 'నెట్ జీరో క్యాంపస్'గా మారేందుకు కృషి చేస్తున్నారని కితాబు ఇచ్చారు.

# 100 మీటర్లు 10.14 సెకన్లలో.. తొలి భారతీయుడిగా అనిమేశ్ రికార్డు..!




భారత ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఆశాకిరణంగా అవతరించిన అనిమేశ్ కుజుర్ (Animesh Kujur) మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇండియన్ ఉసేన్ బోల్ట్‌గా పేరొందిన ఈ కుర్రాడు విదేశీ గడ్డపై 10.14 సెకన్లలోనే 100 మీటర్ల పరుగును పూర్తి చేశాడు. జర్మనీ వేదికగా జరిగిన పుమా ఫాస్ట్ ఆర్ఫ్ఱు లెగ్స్ 2026 మీట్‌లో సత్తా చాటిన అనిమేశ్ భారత్ అవతల ఇంత వేగంతో వంద మీటర్లు పరుగెత్తిన తొలి అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పాడు.ట్రాక్ మీద బుల్లెట్ వేగంతో దౌడు తీస్తూ జాతీయ స్థాయిలో రికార్డులు బద్ధలు కొడుతున్న అనిమేశ్ కుజుర్ మళ్లీ మెరిశాడు. టోక్యోలో జరుగబోయే వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిక్స్ మీద గురి పెట్టిన అతడు పుమా పాస్ట్ ఆర్ఫ్ఱు లెగ్స్ 2006 మీట్‌లో చిరుతలా పరుగుతీశాడు. 10.14 సెకన్లలోనే 100 మీటర్ల పరుగును పూర్తి చేసి ఔరా అనిపించాడు. తొలుత 10.19 సెకన్లకు పరిమితమైన అనిమేశ్ ఫైనల్లో తన వేగాన్ని మరింత మెరుగుపరుచుకున్నాడు. అయితే.. అత్యంత వేగంగా 100 మీటర్ల పరుగుతో రికార్డు సాధించిన గురిందెర్వీర్ సింగ్(10.09 సెకన్లు)ను మాత్రం అందుకోలేకపోయాడీ రన్నర్.

# క్రాంతికి మూడు వికెట్లు.. పోరాడుతున్న ఇంగ్లండ్ కెప్టెన్..!

లార్డ్స్ టెస్టులో భారత జట్టు పట్టుబిగిస్తోంది. తొలిరోజే ఆలౌటైన టీమిండియా.. రెండో రోజు ఇంగ్లండ్‌ను వణికించింది. మొదటి సెషన్‌లోనే పేసర్ క్రాంతి గౌడ్(3-25) వికెట్ల వేట కొనసాగించగా.. ఆతిథ్య జట్టు బెంబేలెత్తిపోయింది. మరో ఎండ్‌లో సయాలీ సత్ఘరే(1-36), స్నేహ్ రాణా(1-35) రెచ్చిపోగా సగం మంది పెవిలియన్ చేరారు. అర్ధ శతకం బాదిన అమీ జోన్స్ (52) వెనుదిరిగినా.. పట్టువదలకుండా క్రీజునంటుకున్న కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్(39 నాటౌట్) పోరాడుతోంది. లంచ్ సమయానికి ఇంగ్లండ్ 150 కూడా కొట్టలేకపోయింది.స్వదేశంలో చెలరేగాలనుకున్న ఇంగ్లండ్ బ్యాటర్లకు భారత పేసర్లు చుక్కలు చూపిస్తున్నారు. లార్డ్స్ టెస్టులో క్రాంతి గౌడ్(3-25) నిప్పులు చెరగడంతో తొలి రోజే ఓపెనర్ టమ్మీ బ్యూమంట్(2)ను కోల్పోయిన ఆతిథ్య జట్టు.. రెండో రోజు తొలి సెషన్‌లోనూ మరో రెండు వికెట్లు నష్టపోయింది. ఓపెనర్ మియా బౌచిర్(23)ను పెవిలియన్ చేర్చిన స్పీడ్‌స్టర్.. బౌండరీలతో చెలరేగుతున్న అలిసే క్యాప్సే(9)ను స్వింగ్‌తో వెనక్కి పంపింది.



# మెస్సీకి 'పెనాల్టీ' షాక్ ఇస్తారా.. అర్జెంటీనా మేనేజర్ సమాధానమిదే..!



ఫిఫా వరల్డ్‌కప్‌లో నాకౌట్‌కు దూసుకెళ్లిన అర్జెంటీనా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌కు వేళైంది. కొలంబియాకు చెక్ పెట్టిన స్విట్జర్లాండ్‌ను లియోనల్ మెస్సీ సేన ఢీకొట్టనుంది. కీలకమైన మ్యాచ్ కావడంతో ఏ చిన్న పొరపాటు చేయొద్దని ఇరుజట్లు భావిస్తున్నాయి. అయితే.. ఫామ్‌లో ఉన్న మెస్సీ పెనాల్టీలను గోల్‌గా మలచలేకపోవడం డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో స్విస్ మ్యాచ్‌కు ముందు అర్జెంటీనా మేనేజర్ లియోనల్ స్కలోని మీడియాతో మాట్లాడుతూ పెనాల్టీ అవకాశం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఆడుతున్న అర్జెంటీనాకు నాకౌట్‌లో సవాళ్లు ఎదురవుతున్నాయి. కార్బో వెర్డే, ఈజిప్ట్ చేతిలో అతికష్టమ్మీద గట్టెక్కిన మెస్సీ సేన.. క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్‌తో అమీతుమీకి సిద్ధమైంది. ఆదివారం ఉదయం 6 గంటలకు మ్యాచ్ ఉన్నందున మేనేజర్ లియోనల్ స్కలోని మీడియాతో మాట్లాడాడు. ఈ ఎడిషన్‌లో రెండు పెనాల్టీలను గోల్ పోస్ట్‌లోకి పంపని మెస్సీకి మరో అవకాశం ఇస్తారా లేదా అనే ప్రశ్నకు అతడు అవును అనిగానీ, కాదు అనిగానీ చెప్పలేదు.

# వింబుల్డన్‌కు క్రికెట్ కళ.. రాయల్ బాక్స్‌లో గిల్, సచిన్..!



ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న వింబుల్డన్ టోర్నీకి క్రికెట్ కళొచ్చింది. టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ గ్యాలరీలో సచిన్ టెండూల్కర్, వెస్టిండీస్ లెజెండ్ బ్రియాన్ లారా, భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తళుక్కుమన్నారు. రాయల్ బాక్స్‌లో రాయల్ లుక్‌తో గిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. సతీమణి అంజలి సమేతంగా సచిన్ హాజరయ్యాడు. విరామంలో వీరితో టెన్నిస్ గ్రేట్ రోజర్ ఫెదరర్ కలవడంతో కెమెరా కళ్లన్నీ వీరివైపే తిరిగాయి.వన్డే సిరీస్‌కు ముందే ఇంగ్లండ్ చేరుకున్న భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బిజీగా గడుపుతున్నాడు. పాప్ సింగర్లను కలిసి.. మెర్సిడెజ్ బెంజ్ గ్యారేజ్‌లో ఫార్ములా వన్ రేసర్ ఆంటినెల్లాతో కలిసి కారిడార్ క్రికెట్ ఆడిన గిల్ ఈసారి వింబుల్డన్‌లో మెరిశాడు. భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ సతీసమేతంగా మ్యాచ్ చూసేందుకు రాగా.. రాయల్ బాక్స్‌లో వారి పక్కనే కూర్చున్నాడు టీమిండియా కెప్టెన్. మ్యాచ్ చూసేందుకు వచ్చిన వెస్టిండీస్ వెటరన్ బ్రియాన్ లారా, టెన్నిస్ లెజెండ్ రోజర్ ఫెదరర్‌తో కాసేపు ముచ్చటించాడు గిల్. జకోవిచ్, సినర్ మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ వీక్షించారు వీరంతా.

# నేడు ఐదో టీ20.. సంజూ శాంసన్‌కు ఛాన్స్

హైదరాబాద్ : ఇంగ్లండ్‌తో ఐదో టీ20 మ్యాచ్ కోసం టీమిండియా సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైన భారత్, కనీసం ఈ మ్యాచ్‌నైనా గెలిచి క్లీన్ స్వీప్ కాకుండా గౌరవాన్ని కాపాడుకోవాలని భావిస్తోంది. జోఫ్రా ఆర్చర్, సామ్ కరన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో భారత బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నారు. అయితే ఫామ్‌లో లేని తిలక్ వర్మ స్థానంలో సంజూ శాంసన్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానులు కోరుతున్నారు. బ్యాటింగ్ ఆర్డర్ దెబ్బతింటుందని హెడ్ కోచ్ గంభీర్ భావిస్తున్నాడు. మరి ఛాన్స్ ఇస్తారా లేదా చూడాలి.



# స్మృతి మంధాన అరుదైన ఘనత



హైదరాబాద్: భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఏకైక మహిళల టెస్టు తొలి రోజున ఆమె తన కెరీర్‌లో 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడింది. దీంతో భారత్ తరఫున 300 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అతి పిన్న వయస్కురాలైన మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. 29 సంవత్సరాల 357 రోజుల వయస్సులో ఈ మైలురాయిని అందుకుంది.స్మృతి మంధాన అంతర్జాతీయ కెరీర్ 2013 ఏప్రిల్ 5న బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌తో ప్రారంభమైంది. అప్పటి నుంచి మూడు ఫార్మాట్లలోనూ నిలకడగా రాణిస్తూ భారత మహిళల క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన బ్యాటర్లలో ఒకరిగా గుర్తింపు పొందింది. ఇప్పటివరకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 4,538 పరుగులు, వన్డేల్లో 5,411 పరుగులు చేసింది. టెస్టు క్రికెట్‌లో తొమ్మిది మ్యాచ్‌ల్లో 718 పరుగులు నమోదు చేసిన ఆమె రెండు సెంచరీలు, నాలుగు అర్ధశతకాలు సాధించింది. లార్డ్స్ టెస్టులో చేసిన పరుగులతో మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, శుభాంగి కులకర్ణిలను అధిగమించి భారత మహిళల తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన మూడో బ్యాటర్‌గా నిలిచింది.

**భారత్‌కు ఆధిక్యం.. ఇంగ్లాండ్‌కు తొలి షాక్ ...** మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ నాట్ సైవర్-బ్రంట్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఆరంభంలోనే షఫాలీ వర్మ డకౌట్ అయినా, మంధాన బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకుంది. అనంతరం హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ అర్ధశతకాలతో రాణించడంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 285 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు భారత బౌలర్లు శుభారంభం అందించారు. క్రాంతి గౌడ్ బౌలింగ్‌లో టామీ బ్యూమాంట్ కేవలం రెండు పరుగులకే ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఒక వికెట్ నష్టానికి 21 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 264 పరుగుల వెనుకబడి ఉండటంతో రెండో రోజు ఆటపై ఆసక్తి నెలకొంది.

# చెన్నైలో బిగ్‌బాష్ లీగ్



## ఆరంభ మ్యాచ్‌కు చెపాక్ ఆతిథ్యం

## భారత్, ఆసీస్ ప్రధానుల సమక్షంలో ప్రకటన

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా), భారత్, ఆస్ట్రేలియా ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాల్లో అతిపెద్ద అడుగు పడింది. ఇప్పటికే కబడ్డీ, క్రికెట్ లీగ్‌లలో ఎంపిక చేసిన మ్యాచ్‌లను ఆస్ట్రేలియాలో నిర్వహించే ఆలోచనలకు పదునెక్కుతుండగా.. తాజాగా బిగ్‌బాష్ లీగ్ 2026-27 సీజన్ ఆరంభ మ్యాచ్‌ను భారత్‌లో నిర్వహించనున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడి ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. సెంటర్ ఆఫ్ ఆస్ట్రేలియా-భారత్ రిలేషన్స్ సంస్థ దీనికి ఆర్థికంగా మద్దతు ఇవ్వనుంది. క్రికెట్ ఆస్ట్రేలియా సైతం నిదులు సమకూర్చనుంది. భారత ప్రధాన మోడి, ఆసీస్ ప్రధాని అల్బనీస్ సమక్షంలో క్రికెట్ ఆస్ట్రేలియా శుక్రవారం మెల్‌బోర్న్‌లో ఈ ప్రకటన చేసింది. భారత్ సైతం ఐపీఎల్ మ్యాచ్‌లను ఆస్ట్రేలియాలో నిర్వహించే ఆలోచన చేస్తుందని సీఏ ఆశాభావం వ్యక్తం చేసింది.డిసెంబర్ 12న చెన్నైలో ఆరంభ మ్యాచ్ :బిగ్‌బాష్ లీగ్ 2026-27 సీజన్ షెడ్యూల్‌ను ఇంకా ఖరారు చేయలేదు. కానీ భారత్‌లో ఆరంభ మ్యాచ్ ప్రకటన కోసం తొలి మ్యాచ్ తేదిని వెల్లడించారు. డిసెంబర్ 12న ఆరంభ మ్యాచ్ చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరుగనుంది. డిఫెండింగ్ చాంపియన్స్ పెర్త్ స్కార్చర్స్‌తో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తలపడుతుంది. డిసెంబర్ 6న షెఫల్డ్ షీల్డ్ దేశవాళీ టోర్నీ ముగియనుండగా.. ఈ రెండు జట్ల ఆటగాళ్లు నేరుగా చెన్నైకి చేరుకోనున్నారు. చెపాక్‌లో మెల్‌బోర్న్, పెర్త్ జట్ల ఆటగాళ్లు మ్యాచ్ ముంగిట నాలుగు రోజుల పాటు సాధన చేయనున్నారు. బిగ్‌బాష్ లీగ్ మిగతా మ్యాచ్‌లన్నీ ఆస్ట్రేలియాలో జరుగుతాయి. దీంతో ఈ రెండు జట్లకు రెండో మ్యాచ్‌కు కనీసం ఓ పది రోజుల విరామం లభించేలా షెడ్యూల్ రూపొందించనున్నారు. బిగ్‌బాష్ లీగ్‌ను ఐపీఎల్ తరహాలో ప్రయివేటీకరణ చేసేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఆలోచన చేస్తుండగా... మెల్‌బోర్న్, పెర్త్ జట్ల యాజమాన్యాలు (రాష్ట్ర క్రికెట్ సంఘాలు) క్రికెట్ విక్టోరియా, వెస్టర్న్ ఆస్ట్రేలియాలు అందుకు సుముఖంగా ఉన్న సంగతి తెలిసిందే. చెన్నైలో ఆడేందుకు పలు క్లబ్‌లు ఆసక్తి చూపించాయని.. ఆరంభ మ్యాచ్‌కు స్టేడియం అభిమానులతో నిండుతుందని సీఏ దీమా వ్యక్తం చేసింది. క్రికెట్ ఆస్ట్రేలియాతో జత కట్టి.. బిగ్‌బాష్ లీగ్ ఆరంభ మ్యాచ్‌కు ఆతిథ్యం అందించటం గౌరవంగా భావిస్తున్నామని తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ (టిఎన్‌సీఏ) ప్రెసిడెంట్ టిజె శ్రీనివాసరాజ్ అన్నారు.

# మురుగన్ నేపథ్యంలో చిత్రాలు

## తెలుగు, తమిళంలో కార్తికేయుడి నేపథ్యంలో సినిమాలు







దక్షిణాది సినీ పరిశ్రమలో దైవిక, పురాణ గాథల నేపథ్యానికి నయా క్రేజ్ మొదలైంది. ఒకప్పుడు పౌరాణిక కథలకు కేరాఫ్ అడ్రస్‌గా కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలు మళ్లీ అదే బాట పట్టినట్లు తెలుస్తున్నాయి. ప్రస్తుతం తమిళ, తెలుగు సినీ రంగాలలో లార్డ్ మురుగన్ (సుబ్రమణ్య స్వామి) కాన్సెప్ట్ ఒకవైపు భారీ ట్రెండ్‌గా మారుతోంది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖ దర్శకులు, అగ్ర హీరోలు మురుగన్ బ్యాక్‌డ్రాప్‌లో
ప్రతిష్టాత్మక చిత్రాలను ప్రకటించడం సోషల్ మీడియా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ట్రెండ్‌ను మొదటిగా కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ ప్రారంభించాడు అని చెప్పవచ్చు. శివకార్తికేయన్ పుట్టినరోజు పురస్కరించుకుని విడుదలైన ఒక గ్లింప్స్ ఇటీవలే అందరి దృష్టిని ఆకర్షించింది. శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో లోకనాయకుడు కమల్ హాసన్ భారీ నిర్మాణంలో, శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'సేయోన్' అనే చిత్రం ఈ మురుగన్ సెంటిమెంట్‌కు పునాది వేసింది. తమిళ ప్రాచీన సంస్కృతి, సాహిత్యంలో కార్తికేయుడిని 'సేయోన్' అని పిలుస్తారు. ఈ చిత్ర గ్లింప్స్‌లో శివకార్తికేయన్ విరుమాండి స్వామి పూనకం వచ్చినట్లుగా, అత్యంత ఊరమాస్ లుక్‌లో పల్లెటూరి జాతర నేపథ్యంలో కనిపించి అభిమానులను అలరించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ యాక్షన్ డ్రామాను అక్టోబర్ లో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ అనౌన్స్ అయింది. ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్ విస్తృతంగా ప్రచారంలో ఉంది. దీంతో ఈ ప్రాజెక్ట్ కూడా మురుగన్ జీవితంపై రాబోతుండడంతో టాలీవుడ్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఈ సినిమా ప్రకటన సమయంలో నిర్మాత నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ తీవ్ర వివాదానికి దారితీసింది. మురుగన్ స్వామి 'ఉత్తరాదిన జన్మించాడు.. దక్షిణాదిన పూజించబడుతున్నాడు' అంటూ ఆయన పేర్కొన్న వ్యాఖ్యలపై తమిళనాడులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తమిళులు తమ ప్రాచీన దేవుడైన 'తమిళ్ కడవుల్' (తమిళ దేవుడు) మురుగన్‌ను ఉత్తరాది మూలాలతో ముడిపెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్టీఆర్ సినిమాపై ఈ రకమైన రాజకీయ, ప్రాంతీయ దుమారం రేగుతున్న తరుణంలోనే, ధనుష్ మరియు వెట్రిమారన్ కాంబినేషన్‌లో 'తమిళ్ మురుగన్' ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్‌లో ధనుష్ ఒక భారీ ఏనుగుపై గంభీరంగా కూర్చొని, చేతిలో మురుగన్ స్వామి యొక్క శక్తివంతమైన ఆయుధం 'వేల్' (ఈటె) పట్టుకుని, ఒక భారీ సైన్యం ముందు తమిళ ప్రజలకు, ఆ నేలకూ రక్షకుడిగా కనిపించారు. అయితే ఒకప్పుడు భక్తిరస చిత్రాలుగా వచ్చిన దేవుళ్ల కథలు, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ యాక్షన్ డ్రామాలుగా, అలాగే ప్రాంతీయ అస్తిత్వానికి ప్రతీకలుగా మారుతున్నాయి.

# అఖిల్‌కు హిట్ ఇమ్మని శ్రీవారిని కోరుకున్నా

## లెనిన్ సక్సెస్ మీట్‌లో నాగార్జున




తిరుమల శ్రీవారి దర్శనానికి ఎప్పుడెళ్లినా తాను ఏం కోరుకోనని.. కానీ, ఇటీవల వెళ్లినప్పుడు మాత్రం అఖిల్‌కు మంచి హిట్ ఇవ్వమని కోరుకున్నట్లు నాగార్జున తెలిపారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ అబ్బూరి తెరకెక్కించిన 'లెనిన్' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ.. అఖిల్‌కు విజయాన్ని ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో టీమ్ అంతా కలిసి కట్టుగా వర్క్ చేసిందన్నారు. సినిమాకు అడగ్గానే వాయిస్ ఓవర్ ఇచ్చిన మా పెద్దబ్బాయ్ తారక్‌కు ధన్యవాదాలు. సరిగ్గా ఏడాది క్రితం 'తండేల్' సక్సెస్‌మీట్‌కు వచ్చాను. ఇప్పుడు 'లెనిన్' ఈవెంట్.. నాగచైతన్య, అఖిల్ ఇద్దరూ నాకు రెండు కళ్లు. 'లెనిన్' దర్శకుడు మురళీ కిషోర్, ఎడిటర్ నవీన్ ఇద్దరూ పనిరాక్షసులు. భాగ్యశ్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని అంగీకరించినందుకు ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పాలి. సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి భాగ్యశ్రీ ఫోన్ చేసి టెన్షన్ పడింది. తాను ఎంతో కష్టపడుతున్నాననీ కానీ, సరైన గుర్తింపు రావట్లేదని బాధపడింది. 'కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా వస్తుందని చెప్పా. అదే నిజమైంది. ఈ సినిమా విజయంలో నాగవంశీ ముఖ్యపాత్ర పోషించారని టీమ్‌కు థాంక్స్ చెప్పారు. ఇక అఖిల్ గురించి మాట్లాడుతూ.. ఏది అనుకున్నా దాన్ని కచ్చితంగా సాధించాలనే తపన చిన్నప్పటి నుంచి ఉంది. ఎంతో ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇప్పటి వరకూ ప్రతి సినిమాకు వందశాతం న్యాయం చేశాడు. కానీ, హిట్ కొట్టలేకపోయాడు. 'లెనిన్'తో సరైన హిట్ పడింది. ఈ సినిమాకు ముందు ఒక ప్రమాదంలో అఖిల్ చేతికి దెబ్బతగిలింది. చాలా రోజులు చేయి పనిచేయలేదు. మళ్లీ మాములుగా వస్తుందా లేదా అని అందరం టెన్షన్ పడ్డాం. ఆ సమయంలో అఖిల్‌లో చాలా మార్పు వచ్చింది. దేని గురించైనా నిదానంగా ఆలోచించడం నేర్చుకున్నాడు. అదే సమయంలో పెళ్లి అయింది. వాడికంటూ ఓ తోడు వచ్చింది. గుడ్ టైం ప్రారంభమైందనిపించిందని చెప్పారు. అక్కినేని అభిమానులకు నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భాగ్యశ్రీ ..భావోద్వేగం

'లెనిన్'లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు.

# ఓ సుకుమారి ట్రైలర్ విడుదల

'మసూద', 'పరేషాన్' చిత్రాలతో వైవిధ్యమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'ఓ సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ మ్యూజికల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ, ఆ తర్వాత వారి జీవితాల్లో వచ్చే మలుపుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. తిరువీర్ తన మార్క్ సహజ నటనతో ఆకట్టుకోగా, ఐశ్వర్య రాజేష్ మరోసారి నటన ప్రాధాన్యమున్న పాత్రలో మెరిశారు. భరత్ మంచిరాజు అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సున్నితమైన భావోద్వేగాలు, చక్కటి వినోదంతో



# షూటింగ్ లో గాయపడ్డ రాశి ఖన్నా

బిజీ కథానాయిక రాశి ఖన్నా షూటింగ్ సెట్‌లో గాయపడ్డారు. ప్రస్తుతం టాలీవుడ్ కంటే తమిళ్, హిందీ ప్రాజెక్టులపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టిన ఈ బ్యూటీ.. బాలీవుడ్‌లో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రల్లో అనీస్ బజ్మీ తెరకెక్కిస్తున్న ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో రాశి ఖన్నాకు గాయాలయ్యాయి. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. యాక్షన్ సీన్స్ చేస్తున్నప్పుడు దెబ్బలు తగిలినప్పటికీ, రాశి ఖన్నా ఎక్కడా బ్రేక్ తీసుకోలేదు. తన వల్ల షూటింగ్‌కు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో గాయంతోనే ఆ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఒక ఫీమేల్ యాక్టర్ ఉండి కూడా డూప్ లేకుండా క్లిష్టమైన స్టంట్స్ చేయడం, గాయపడినా వెనకడుగు వేయకపోవడంతో ఆమె అంకితభావాన్ని చూసి నెటిజన్లు, అభిమానులు సెల్యూట్ చేస్తున్నారు.ఇక తెలుగు సినిమాల విషయానికి వస్తే.. రాశి ఖన్నా ఇటీవల నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మ్యాజిక్ చేయలేకపోయింది. కమర్షియల్‌గా ఈ సినిమా నిరాశపరచడంతో పాటు, ఇందులో ఆమె పోషించిన క్యారెక్టర్‌కు కూడా పెద్దగా స్కోప్ లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ బాలీవుడ్ ప్రాజెక్టులపైనే ఉన్నాయి.






# 'తక్షకుడు' షూటింగ్ పూర్తి చేసిన ఆనంద్ దేవరకొండ..

ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న 'తక్షకుడు' సినిమా షూటింగ్ పూర్తైంది. ఈ విషయాన్ని ఆయన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. నటుడిగా తనకు అత్యంత సంతృప్తినిచ్చిన చిత్రాల్లో ఇదొకటని చెప్పారు. 'మిడిల్ క్లాస్ మెలోడీస్' తర్వాత దర్శకుడు వినోద్ అనంతోజుతో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉందన్నారు. కథను, నటుడిని విభిన్నంగా చూసే దర్శకుడు ఆయన అని ప్రశంసించారు. తెలుగు ఫోక్‌లోర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ అంధుడి పాత్రలో కనిపించనున్నారు. గ్రామస్థుల మరణాలకు కారణమైన వారిపై తన పెంపుడు కుక్కతో కలిసి ప్రతీకారం తీర్చుకునే వ్యక్తిగా నటిస్తున్నారు. ఈ పాత్ర తనకు సవాల్‌గా అనిపించిందని, అదే సమయంలో ఎంతో ఆసక్తికరంగా కూడా ఉందని తెలిపారు. లుక్ టెస్ట్ స్కెచ్‌లు, షూటింగ్ సమయంలో తీసిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు.సినిమాలో తనతో కలిసి నటించిన 'బెర్లిన్' అనే కుక్కతో మంచి అనుబంధం ఏర్పడిందని ఆనంద్ తెలిపారు. దర్శకుడు భావోద్వేగాలకు తగ్గట్టుగా సహజమైన యాక్షన్ చేయించారని వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందని, త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యే 'తక్షకుడు' ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 24న రామాయణ ట్రైలర్ విడుదల




భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.

"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569